



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు
పల్నాడు

ఆదివారం 16 నవంబర్ 2025 - పేజీలు 9


## గొలుసు కట్టు దుకాణాలపై
# సీఎం ఆదేశాలు బేఖాతరు..!

- బ్రాండ్ ను బట్టి రూ.10 నుండి రూ.50 అదనంగా వసూళ్లు..
- లైసెన్స్ దారులు వదిలి గొలుసు కొట్టు దుకాణాలపై చర్యలు సబబేనా..?
- గొలుసు కొట్టు దుకాణంలో లేబుల్ తొలగించి మద్యం అమ్మకాలు
- అబ్కారీ శాఖ అధికారులకు అన్నీ తెలిసే జరుగుతున్నాయా..
- అబ్కారి జిల్లా శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలోని అడ్డగోలుగా మద్యం వ్యాపారం..



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మద్యం గొలుసు దుకాణాలపై అబ్కారీ శాఖ అధికారులు చర్యలు మొదలు పెట్టడమూ.. చర్యలు అపి వేయడమూ పూర్తి కావడంపై సర్వత్ర విమర్శలు వెల్లు వెతుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయం మేరకు గొలుసు కట్టు దుకాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహణకు సమాయిత్తం అవుతున్నామని, దాడులు చేస్తున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని ప్రగల్బాలు పోతున్న

5 లో



## పరిశ్రమలకు
# ఏపీ స్వర్గధామం

- లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర భవిత బంగారుమయం
- సీఎం చంద్రబాబు విజనరీకి నిదర్శనం
- 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు
- సీఐఐ సమ్మిట్ కు హాజరైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే

5 లో..



## క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యంగా సంస్కరణలు: జీవీ అంతర్ జిల్లాస్థాయి బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన జీవీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య, ఉద్యోగాల్లో 2 నుంచి 3%కి

మిగతా 5 లో..

# గిరిజనుల విద్య, ఆరోగ్య, ఉపాధి, సమగ్ర అభివృద్ధికి కృషి

- మైదాన ప్రాంతాల్లోని గిరిజనులకూ అభివృద్ధి ఫలాలు అందాలి
- గిరిజన సంఘం నేత చంద్ర నాయక్
- కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గిరిజనుల విద్య, ఆరోగ్య, ఉపాధి, సమగ్ర అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జన జాతీయ గౌరవ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో పోరాటం చేసిన గిరిజన నేతలు బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాము గంటందొర, బోనంగి పండులాల్, కుడుముల పద్ద బయన్న, గ్రాము మల్లు దొర, హనుమంతప్ప తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు. తొలుత వేడుకలలో పాల్గొన్న పలు గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు దేవసోత్ చంద్రనాయక్ తదితరులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం తరహాలో మైదాన ప్రాంతాల్లోని గిరిజనులకు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, స్థానిక సంస్థలు, రాష్ట్ర అసెంబ్లీలోను జనాభా ప్రాతిపదికన సీట్లు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సంచార జీవనం చేస్తున్న గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు తో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. గిరిజనుల సమస్యలను తెలుపుకునేందుకు ప్రత్యేకంగా జిల్లాస్థాయిలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జాతి గౌరవాన్ని దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గిరిజన జాతుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులు గిరిజన నాయకులు బీర్సా ముండా జయంతి రోజును జన జాతీయ

మిగతా 5 లో..

# పరిశుభ్రతతో వ్యాధుల నుంచి రక్షణ

### కలెక్టర్ తమీమ్ అన్సారియా

**లాలుపురం (గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, సమాజ పరిశుభ్రత పాటించడం ద్వారానే వ్యాధుల నుంచి రక్షణ పొందుతారని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు.
శనివారం లాలుపురం గ్రామంలో జరిగిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర," కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి, చేతులు శుభ్రపరచుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులతో కలిసి చేతులు శుభ్రపరుచుకున్నారు.

5 లో



## కళ్లంతో సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్
# ఇండియన్ ఇండస్ట్రీ ఒప్పందం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విశాఖపట్నం వేదికగా నవంబర్ 14వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సిఐఐ-భాగస్వామ్య సదస్సు- 2025 నందు గుంటూరు శివారులో నెలకొన్న కళ్లం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ భారత పరిశ్రమల సమాఖ్య ( సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) తో అవగాహన ఒప్పందం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డా!! మొవ్వ ఉమాశంకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎం ఓ యు ( అవగాహన ఒప్పందం) లో భాగంగా సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వారు సెంటర్ ఫర్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో కళ్లం ఇంజనీరింగ్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించడం ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కు డిజిటల్ ట్రాన్సర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్ గా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన

మిగతా 5 లో..

# పర్యావరణం, పరిశుభ్రత పరంపర అలవాటుగా మారాలి

చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రతి ఒక్క కుటుంబంలో పర్యావరణ స్పృహ, పరిశుభ్రత అనేవి పరంపర అలవాటుగా మారాలని పిలుపునిచ్చారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. భవిష్యత్ తరాలకు మెరుగై న సమాజం, ప్రశాంత వాతావరణం కోసం అవి తప్పనిసరిగా పేర్కొన్నారాయన. వినుకొండ కారంపూడి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విద్యార్థులు, సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలోనూ ఎన్నడూ లేని రీతిలో అయిదేళ్ల వైసీపీ పాలనలో చెత్తపై పన్ను వసూలు చేశారని, పైగా 80 లక్షల మెట్రిక్ టన్నుల మేర చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రావడంతోనే చెత్త పన్ను రద్దు చేయడంతో పాటు వాళ్లు వదిలేసి పోయిన చెత్తనూ తొలగించామన్నారు. ఆరోగ్యాన్ని సాధించాలంటే పరిశుభ్రత ఉండాలని, అందులో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ పాటించాలని, భావితరాలకు పరిశుభ్రత వారసత్వంగా అందజేయాలని, అందులో భాగంగానే పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కాలుష్య నివారణకు తోడ్పడాలని, తద్వారా ఆరోగ్యం కాపాడుకోవడమే కాక భావితరాలకూ కాలుష్య రహిత సమాజ అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయం, రోడ్ల మీద ఇలా అన్నిచోట్లా పరిశుభ్రతే కనిపించాలని, స్వచ్ఛమైన, పచ్చనైనా, ఆరోగ్యకరమైన రాష్ట్రం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించి భావితరాలకు అందించాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని అలాంటి వ్యక్తి నాయకుడిగా లభించడం అందరు చేసుకున్న అదృష్టమన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్, రాష్ట్రంలో వినుకొండను తీర్చిదిద్దాల నే సీఎం చంద్రబాబు, తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలోని పుస్తకాల ప్రదర్శన



**గురజాల మేజర్ న్యూస్:** పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా రెండవ రోజున శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు గ్రంథాలయ అధికారి సిహెచ్ హేమ భార్గవి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం సుశీల పుస్తక పఠన ఆవశ్యకతను వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుస్తక పంపిణీ ఏజెంట్లు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంపీపీ షేక్. జబీన్ ప్రారంభించి ప్రసంగించారు. పుస్తక పఠనంవిద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారుఈ. కార్యక్రమంలో. విశ్రాంత ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాద్ ,గద్దె .రవీంద్ర ,ఏ .ధనుంజయ, డి .వెంకటేశ్వరరావు, ఏ. భూషయ్య ,గ్రంథాలయ ఇన్చార్జి. బి . జ్యోతి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువపత్రాల కోసం ప్రజల్ని కార్యాలయాల చుట్టు తిప్పొద్దు

- అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలి
- అర్జీల్ని సచివాలయ ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతగా తీసుకోవాలి
- ప్రజా సమస్యలు, అభివృద్ధిపై సమీక్షలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం మొత్తంలో ఎక్కడా కూడా ధ్రువపత్రాల కోసం ప్రజల్ని పదేపదే ప్రభు త్వ కార్యాలయాల చుట్టూ తిప్పే పరిస్థితులు ఉండకూడదని స్పష్టం చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలసికట్టుగా పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. గత ఎమ్మెల్యే ఎలా దుర్భాషలాడారో అందరూ చూశారని, కానీ తమ సంస్కారం అది కాదని, ఉద్యోగులను గౌరవిస్తామని, ప్రేమిస్తామని, సహకారం అందిస్తామని, కష్టాల్లో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. తనతో పాటు కూటమి నాయకుల సహాయ సహకారం కూడా అధికారులకు ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడు ఉంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో వినతుల విషయంలో జవాబుదారీతనంలో వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. వినుకొండ పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో శనివారం ఆ మేరకు చీఫ్ విప్ జీవీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందించాల్సిన సేవలు, పట్టణ అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. అనం తరం మాట్లాడుతూ ధ్రువపత్రాల కోసం ప్రజలను పదేపదే తిప్పకుండా సకాలంలో సేవలు అందించాలని, అందుకు సచివాలయాల ఇన్‌ఛార్జులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇదే విషయంపై సమావేశాలు ఏర్పాటు చేసి సిబ్బందికి స్పష్టంగా చెప్పాలని, ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలో విధివిధానాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వార్డు, బూత్‌లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఎవరైనా అవినీతి జలగల్లా ప్రజలను ఏడ్పిస్తే కఠిన చర్యలు తప్పవని, బదిలీనే కాక సస్పెండ్ చేసేవరకు వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. యువ పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలన్న చంద్రబాబు పిలుపుతోనే నాడు తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఆ రోజు నుంచీ ప్రజలకు సేవచేయాలన్న ఒకేఒక్క లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తనకు వచ్చే వందల కోట్ల ఆదాయం కంటే కూడా జన్మభూమి రుణం తీర్చుకోవడమే ముఖ్యమని, ఇప్పటికీ కూడా రాత్రింబవళ్లు పనిచేయడానికి కారణం ఆ తపనే అని చెప్పారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు లక్ష్యం మేరకు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనతో పాటు వినుకొండ పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.

# ఆర్‌పిఎఫ్ రిజర్వ్ సిఐ సతీష్ హత్య కేసులో ముద్దాయి లను వెంటనే అరెస్టు చేయాలి

## జాతీయ బిసి బహుజన ఫ్రంట్



**పాతగుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు స్థానిక బీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది పరకామణి అవినీతి కేసులో ఫిర్యాదు చేసిన జి ఆర్ పి ఎఫ్ సి ఐ సతీష్ కుమార్ హత్య కేసులో ముద్దాయిలు ఎంతటి వారైనప్పటికీ వెంటనే అరెస్టు చేయాలని కేసును సిబిసిఐడికి అప్పగించాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సతీష్ తలపై గట్టిగా బాదినట్లు ఉన్న గాయాలను పరిగణలో తీసుకొని అన్ని కోణాలలో దర్యాప్తు జరపాలని అన్నారు బడుగు బలహీన వర్గాలు చెందిన సతీష్ కుమార్ హత్య కుట్రపూరితమైనదని నిజాలను నిగ్గు తేల్చాలని ఈలాంటి హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు ఎం.రాఘవులు వట్టికూటి సాంబయ్య తదితరులు పాల్గొన్నవారిలో వున్నారు

# ఇష్టకామేశ్వరి దేవాలయంలో ఏకాదశి వేడుకలు

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల శ్రీ గంగా పార్వతీ సమేత ఇష్టకామేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఏకాదశి వేడుకలు. స్వామివారికి లక్ష పత్రి బిల్వార్చన. మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన. సాయంత్రం సమయంలో గ్రామ వన సమారాధన నిర్వహించారు.





# ఘనంగా 72 వ జాతీయ సహకార వారోత్సవాలు

**నూజెండ్ల మేజర్ న్యూస్:** నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సొసైటీ సీఈఓ గంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ ఛైర్మన్ బచ్చు అంజిరెడ్డి హాజరై సహకార పతాకాన్ని ఎగరవేశారు , ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ బచ్చు అంజిరెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని అలాగే ఎరువులు సకాలంలో తక్కువ రేటుకి రైతులందరికీ అందుబాటులో తీసుకువచ్చి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు చుట్టుపక్క గ్రామ రైతులందరూ సొసైటీ లో తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అనంతరం సహకార సంఘం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ గంగినేని బ్రహ్మయ్య , గ్రామపాల్గొన్నా వీర్ల వెంకటస్వామి, రవ్వవరం యూనిట్ ఇంచార్జ్. మరిడి సురేష్ మరియు టీడీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రోసూరులో ప్రజాదర్బార్



**క్రోసూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన క్రోసూరులో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను కలిసి తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను నేరుగా తీసుకుని వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జికి జవాబుదారితనంగా ఉండాలని అన్నారు. అధికారులంతా అవినీతికి పాల్పడకుండా మానవత్వంతో సత్వరమే సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఒక్క అధికారి అవినీతికి పాల్పడినా కటిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషిచేస్తున్నామని అన్నారు తక్షణ పరి ష్కారం అవసరమైన సమస్యలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆయా సమ స్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జారిన జానీ, మొగల్ జాను, కాంద్రు కాశయ్య, చందు, ఏపూరి నాగేశ్వరరావు, దుద్దుల యోహాను, అనుముల వెంకట్రామిరెడ్డి, దామరచర్ల కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, నలజాల సదాశివరావు, గుడిపాడు బాషా, వి వెంకటేశ్వర్లు, సలాం, కరీముల్లా, హస్సాను, ముస్తఫా, మస్తాన్, చందమామ, ఎంపిడిఓ రవికుమార్ తహసీల్దార్ వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం నియంత్రణకు అద్భుత ఫలితాలు

## –డాక్టర్ కొంగర శ్రీకాంత్, ఎండోక్రైనాలజిస్ట్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వైద్య రంగంలో నిర్విరామంగా జరిగే పరిశోధనలలో ఇతర వ్యాధులతోపాటు మధుమేహం నియంత్రణ, నిరోధంకు అనేక కొత్త మందులు మనదేశంలోనూ అందుబాటులోకి వస్తున్నాయని ,మరికొన్ని మందులు పరిశోధనా ఫలితాలను బట్టి త్వరలో అందుబాటులోకి వస్తాయని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సాయంత్రం "ప్రపంచ మధుమేహం నిరోధక మాసం" సందర్భంగా ఐఎంఎ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో జిఎంఎ హాల్లో "మధుమేహం నియంత్రణలో నూతన మందుల ఆవిష్కరణ– లాభనష్టాలు " అనే అంశంపై వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రసంగా న్ని కొనసాగిస్తూ మధుమేహం నియంత్రణలో ఇటీవల మార్కెట్లోకి ప్రవేశపెట్టిన జిఎల్ పి, డ్యూయల్ ,ట్రిపుల్ అనలాగ్స్ వంటి మందులు మధుమేహ బాధితులలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ.సభాధ్యక్షులు డాక్టర్ టీ. సేవకుమార్ మాట్లాడుతూ వైద్యులు మధుమేహ బాధితులకు చికిత్స చేయడంతో పాటు ,మధుమేహ నిరోధక చర్యల పట్లప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించాలని కోరారు .గుంటూరు ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులలో వ్యాధుల చికిత్సల పరంగాను ,సమాజంలో మధుమేహం నిరోధమే లక్ష్యంగా ఐఎంఏ గుంటూరు శాఖ కృషి చేస్తుందన్నారు. అటు ప్రజలు ,ఇటు వైద్యులు ఐఎంఏ గుంటూరు శాఖ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు .సమావేశము అనంతరం పలువురు వైద్యులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు డాక్టర్ శ్రీకాంత్ సమాధానాలు ఇచ్చారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యవర్గం డాక్టర్ శ్రీకాంత్ ను ప్రశంసా పత్రంతో సన్మానించింది. సమావేశంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు ,డాక్టర్ డి.వి. మాధవరావు ,డాక్టర్ జి.బాబురావు డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు ,వివిధ విభాగాల స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనం విజ్ఞానానికి సోపానం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థి స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని సమపార్జించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి పాల్ రాజు అన్నారు. శనివారం 58వ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక వైయస్సార్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి గ్రంథాలయాల అధికారి జి రమేష్ నిర్వహించారు. పాల్ రాజు మాట్లాడుతూ జీవితంలో ఎప్పుడు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనానికిలోనైతే జీవితాలు చిన్న భిన్నమవుతాయన్నారు. చిన్నారులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,, గ్రంథాలయ సిబ్బంది రజిని తదితరులున్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు - పి డి ఎస్ యు



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేఖ రాయడం వల్ల 2024 –25 విద్యా సంవత్సరంలో 1800 మెడికల్ సీట్లు రాష్ట్రంలో పేద విద్యార్థులు కోల్పోయినటువంటి పరిస్థితి ఉందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల భూముల్ని 66 సంవత్సరాలకు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకిస్తున్నారని, విశాఖపట్నంలో గూగుల్ కంపెనీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాయితీలిచ్చి ప్రైవేట్ వ్యక్తులకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నడపడానికి డబ్బులు లేవని చెప్పడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17 నుంచి 21 వరకు జరుగు ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో సిపిఎం నగర కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదని మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్య కార్పొరేట్ కబంధహస్తాలలోకి చేరిపోతుందాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి,రాష్ట్ర సహాయ ఐ.రాజేష్, రాష్ట్ర నాయకులు, మానస, వినోద్, గణేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివ స్ కార్యక్రమాన్ని నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛభారత కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర సత్య దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు .తదుపరి మానవహారం. లో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ లో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు నవంబర్ మాసంలో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత చేతులు కడిగే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్. జబీన్ ఏఎంసి చైర్మ ఝాన్సీ రాణి, సర్పంచ్ బి.కుషీ భాయి, ఎంపీడీవోపే శ్రీనివాసరావు, డిప్యూటీ పీడీవో కే.జే. నెహ్రూ, ఎంఈఓ కే.శ్రీనివాసరావు, ఏపీఓ మధుబాల, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, గద్దే వాసు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా, ఆశా కార్యకర్తలు, పారిశు ధ్య కార్మికులు పాల్గొన్నారు.






## పరిసరాల పరిశుభ్రతే.. ప్రజారోగ్యానికి భద్రత

### మున్సిపల్ కమిషనర్ ఎన్ ఆనందకుమార్.

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రజారోగ్యానికి భద్రతని వ్యక్తిగత, మన చుట్టూ ఉన్న పరిసరాలను స్వచ్ఛతగా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద కుమార్ అన్నారు శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిసరాల పరుగు శుభ్రత అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ముందుగా మున్సిపల్ మెప్మా సిబ్బందితో ఆయన ర్యాలీ నిర్వహించారు ప్రధాన వీధుల్లో ప్రకార్డులతో స్వచ్ఛతపై నినాదాలు చేయించారు. పురపాలక సంఘ కార్యాలయము నుండి గార్లపాడు బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్, బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, సామజిక పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి ఒక్కరూ తరచుగా చేతులను పరిశుభ్రం చేసుకోవడం వలన దాదాపు 80% వరకు రోగాలను, అంటు వ్యాధులను అరికట్టగలమన్నారు. ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం. విజయ సారధి , సచివాలయ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, మెప్మా లు టిఎంసి, సీవోలు , మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది అందరూ పాల్గొనియున్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### ఏపీడబ్ల్యూజే పెదకూరపాడు మండల అధ్యక్షులు మునుగోటి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం జరుపుతూ,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు నివేసిన స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలంటూ పెదకూరపాడు మండల ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.గత పాలకులు సొంత నిధులతో స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు తప్పితే ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకొని స్థానిక రెవెన్యూ విభాగం ద్వారా తమకు స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు సహకరించాలని తాసిల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు గోగులపాటి దాసు,భూపతి హనుమయ్య, పరగటి రాజు,పరుచూరి పూర్ణచంద్రరావు, చెన్నం శెట్టి బాజీ, వెలితోటి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి




**క్రోసూరు, మేజర్ న్యూస్:** ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, మానసిక ప్రశాంతత మరియు మేధాశక్తి పెరుగుతుందని క్రోసూరు శాఖ గ్రంథాలయాధికారి వీరాంజమ్మ తెలిపారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం క్రోసూరు శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. గ్రంథాలయం లోని పుస్తక ప్రదర్శనను నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచి, మంచి ఆలోచనలను పంచుతాయని, పుస్తకాలు తండ్రివలె ఆదేశిస్తాయని, తల్లి వలే లాలిస్తాయని, గురువు వలే బోధిస్తాయని, మిత్రుని వలె ఆదుకుంటాయని తెలిపారు. గ్రంథాలయాలు గురువులకు బోధనలో, విద్యార్థులకు మెరుగైన అభ్యసన లో తోడ్పడతాయని, పుస్తకాలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, మంచి అలవాట్లు ను పెంచుతాయని తెలిపారు. ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత రూపు రేఖల్ని మార్చే అద్భుత శక్తి కలవని పేర్కొన్నారు. ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పుస్తక పఠనం ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ నజ్మా తదితరులు పాల్గొని విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు.

# ప్రాంగణ నియామకంలో ఆర్.వి.ఆర్ జె.సి. ప్రతిభ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఇటీవల తమ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ అక్మెగ్రేడ్ నిర్వహించిన ప్రాంగణ నియామకంలో 77 మంది విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ హోదాలో వార్షికంగా 6 నుండి 8 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమించబడి, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ. 18 వేలు స్టైపెండ్ అందుకోనున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శనివారం నాడు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ కళాశాల సిబ్బంది అభినందించారు. వచ్చిన ప్రతి ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొంటూ, మారుతున్న సాంకేతికతను అలవర్చుకోవాలని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సి ఎస్ బి ఎస్ విభాగం నుండి 10 మంది, డేటా సైన్స్ విభాగం నుండి 13 మంది, ఏ ఐ %డ% ఎమ్ ఎల్ విభాగం నుండి 19 మంది, ఐ ఓ టి విభాగం నుండి 7 మంది, సి ఎస్ ఈ విభాగం నుండి 8 మంది, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ విభాగం నుండి 6 మంది, ఎలక్ట్రికల్ %డ% ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి 3 మంది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నుండి 8 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకరు, ఎమ్ సి ఏ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని, తమ కళాశాలలో విద్యనభ్యసించే కంప్యూటర్ కోర్స్ విద్యార్థులతో పాటుగా కోర్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు కూడ భారీ ప్యాకేజీలతో అవకాశాలు సాధించడం కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్, ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఒక విజనరీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న చంద్రబాబు నాయుడు

- టిడ్కో ఇల్లు త్వరలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం
- నిజాలు బయటపడకుండా ఉండేందుకు హత్యా రాజకీయాలు చేస్తున్న వైసీపి
- ఫ్యాక్షనిజం రూపుమాపాలంటే ఆధ్యాత్మికం వైపు నడవాలి యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** విజనరి నాయకుడు చంద్రబాబు మీద నమ్మకంతో రాజధానికి పెట్టుబడులు వస్తున్నాయని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందుజరిగిన విలేకరుల సమావేశంలో యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ లో జరుగుతున్న సమావేశం ఒక విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు రాలేదని, ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టారన్నారు. పర్యావరణాన్ని తాకట్టు పెట్టి వైజాగ్‌లో రిషి కొండపై 500కోట్ల తో భవనం నిర్మించారన్నారు. చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని అన్నారు. దీనివలన ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో ఇళ్లు త్వరలోనే పూర్తి చేసి లబ్ధి దారులకుఅందిస్తామన్నారు. నెయ్యి కుంభకోణంలో నిజాలు బయట పడకుండా ఉండేందుకు హత్యా రాజకీయాలు చేస్తున్నరన్నారు. నియోజక వర్గంలో దైద, గుత్తికొండ బిలం,బుగ్గ మల్లేశ్వర స్వామి, బ్రహ్మపాలెం నరసింహా స్వామి ఆలయం అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా పూర్తి చేస్తామన్నారు.త్రాగు నీటి సరఫరా కోసం పనులు, డ్రైనేజీ, సిసి రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పన కోసం పనులుచేస్తామన్నారు.పెద్దిరెడ్డి నకిలీ మద్యం తో పాటు, అటవీ భూములు కూడా ఆక్రమించారన్నారు. నేర చరిత్ర కలిగిన నేతలు ఉన్న పార్టీ వైసిపి పార్టీ అన్నారు.దేశం మొత్తం ఎన్డీఏ ప్రభుత్వంనికి ప్రజలు పట్టం కట్టారనిఆయనఅన్నారు.వైసీపీ పార్టీ త్వరలోనే కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు.ఫ్యాక్షనిజం రూపుమాపాలంటే అందరూ ఆధ్యాత్మిక వైపు నడవాలని అందుకే త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం చేయాలని అన్నారు.

## ఈపెనగండ్ల యోగేశ్వరరావుకు అరుదైన అవకాశం

**వినుకొండ (నూజెండ్ల) మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా నియామకం తెలుగుదేశం పార్టీ (టీడీపీ)లో సుదీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న పెనగండ్ల పెద్ద యోగేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, తలార్లపల్లె పంచాయతీ పరిధిలోని దాట్ల వారి పాలెం గ్రామానికి చెందిన ఆయనను వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యోగేశ్వరరావు ఇంతకు ముందు దాట్ల వారి పాలెం గ్రామ బూత్ కన్వీనర్గా నిబద్ధతతో పని చేశారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ గారు, ఆయనకు నియోజకవర్గ స్థాయి పదవిని అప్పగించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆదేశాల మేరకు జరిగిన ఈ నియామకంతో యోగేశ్వరరావు ఇకపై వినుకొండ నియోజకవర్గంలో బీసీ వర్గాల తరపున కీలక పాత్ర పోషించనున్నారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.




# 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే

**వైద్యాధికారి మహమ్మద్ షాద్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్**




**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరు మండలంలో ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు కుష్టి వ్యాధిని గుర్తించే కార్యక్రమం ఎల్ సి డి సి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి మహమ్మద్ షాద్ అన్నారు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన కుష్టు వ్యాధి గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించిన బ్యానర్ ను, కరపత్రములను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ షాద్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహలు గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించటానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఇందులో భాగంగా మండలంలో ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు లెప్రసీ కేసుల డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి) ద్వారా 14 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షించి సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందిస్తారని తెలిపారు అలాగే కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత ఇవ్వడం ద్వారా వ్యాధిని అరికట్టి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, నొప్పి లేని బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఉండటం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం మొదలైనవి కుష్టి వ్యాధి లక్షణాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు స్టాఫ్ నర్స్ అంజమ్మ, ఫార్మసిస్ట్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనంలో పాల్గొన్న జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థునులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థు ను లు పాల్గొన్నారు .ఈనెల లో వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోటీల్లో గెలుపొందేందుకు ఇప్పటినుండి ప్రణాళిక బద్దంగా పుస్తక పఠనం చేస్తున్నట్లు విద్యార్థు నులు తెలిపారు.




## ఇన్ఫోసిస్‌కు ఎంపికైన బషీర్ భాను

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థిని షేక్ .బషీర్ భానుకు ఇన్ఫోసి.స్. కంపెనీలో ఉద్యోగం లభించింది. బషీర్ భాను ఇన్ఫోసిస్ లో ఎంపికైనందుకు కళాశాల యాజమాన్యం కార్యదర్శి చందు విజయలక్ష్మి, చైర్మన్ చందు రామారావు ,ప్రిన్సిపల్ డాక్టర్. టి. రాఘవేంద్ర విష్ణు ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. సుజాత,. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థు నులు తదితరులు అభినందించారు.

## సామూహిక అభిషేక కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొనాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని లాకులు వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు ఈనెల 18న మాస శివరాత్రి సందర్భంగా భక్తుల సే సామూహిక అభిషేకాలు జరుగునని శ్రీ అభయాంజనేయ స్వామి సేవా సమితి తెలిపారు .సామూహిక అభిషేకమునకు ద్రవ్యములు ఎవరికి వారుగా భక్తులు వెంట తెచ్చుకుని అభిషేకంలో పాల్గొని పరమ.శివుని ఆశీస్సులు పొందాలని, శ్రీ అభయాంజనేయ స్వామి సేవా సమితి తెలియజేశారు.

## ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గంగినేని చిన్న జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు, పెదకూరపాడు మండల తెలుగు యువత క్రియాశీలక నాయకులు లింగంగుంట్ల గ్రామానికి చెందిన గంగినేని వెంకటేశ్వర్లు(చిన్న) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, మందులు పంపిణికి వీలుగా ఓపి చీటీలు,స్టేషనరీ ని సమకూర్చారు. వైద్య సేవలు పొందెందుకు వచ్చిన రోగులు, ఇన్ పేషెంట్లకు పండ్లు,రొట్టె పంపిణీ చేశారు.లింగంగుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి ని పంపిణీ చేశారు.ఆసుపత్రిలో స్టేషనరీ అందించిన గంగినేని చిన్నాకు వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ శాలువాతో సత్కరించారు. కేకును ఏర్పాటు చేసి చిన్నా చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు వడ్లమూడి చిన్న, తెలుగు యువత నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెదకూరపాడు మండల తెలుగు యువత నాయకులు గల్లా శివ, ఏటుకూరి అరవింద్, బోడపాటి నాని తదితరులు ఉన్నారు.



# గొలుసు కొట్టు దుకాణాలపై సీఎం ఆదేశాలు బేఖాతర్..!

మొదటి పేజీ తరువాయి



ఆప్కారి శాఖ అధికారులకు వారి జిల్లా కార్యాలయానికి కోర్తవేటు దూరంలో ఉన్న మద్యం దుకాణాలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పనిచేస్తున్నప్పటికీ వారు పట్టించుకోరు. ఇదేంటని ప్రశ్నించిన వారి సమాచారాన్ని, నిజాలను బయటపెట్టే ప్రయత్నం చేసిన వారిని సమాచారాన్ని, అక్రమాలపై గొంతెత్తిన వారిపై అబ్కారి శాఖ అధికారులు సంబంధిత షాపులో యజమానులకు సమాచారం ఇచ్చి దాడులు చేస్తున్నారనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. ఇదిగో దాడులు చేస్తున్నాం చూడండి... ఊరు తిరిగి వస్తున్నాం చూడండి... కేసులు నమోదు చేస్తున్నాం చూడండి.. అంటూ ప్రకటనలు గుప్పిస్తూ ఊరూరా తిరగకుండానే తిరిగినట్లుగా ఆయిల్ బిల్లులు రాసుకునే అధికారులు వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారన్న విషయాలను మరచిపోతున్నారు. గుంటూరులోని అబ్కారి శాఖ సమీపంలోని బ్రాడీపేట అరణల పేట రైలిపేట కొత్తపేట నాజ్ సెంటర్లలో ఉన్న బార్ అసోసియేషన్ నాయకులు నిర్వహిస్తున్న షాపులలోనూ, ఆ షాపులకు అంటుకుని ఉన్న పర్మిట్ రూములలోను అనుమతులతో పని లేకుండానే తెల్లవారుజామున నాలుగు గంటల నుండి రాత్రి 12 గంటలకు పైబడే షాపులు నిర్వహిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఫిర్యాదు వచ్చిన షాపుల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

## సీఎం ఆదేశాలను పట్టించుకోని అబ్కారి శాఖ..

రెండు నెలల క్రితమే ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం దుకాణాల నుంచి గొలుసు కట్టు ( బెల్టు షాపులు ) దుకాణాలకు సరఫరాను నియంత్రించాల్సి ఉన్నా.. ఇప్పటికీ ఆ దిశగా అడుగులు వేయడంలో అధికారుల అనాసక్తి చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు గుంటూరు జిల్లాలో అమలు కావడం లేదు. మద్యం దుకాణదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు అప్పట్లోనే గొలుసు దుకాణాలకు తమకు సంబంధం లేదని స్పష్టం చేశారని చెబుతున్నప్పటికీ మద్యం అమ్మకాలకు లైసెన్స్ లు పొందిన దుకాణాదారులు గొలుసు కట్టు దుకాణాలకు మద్యం విక్రయాలు మాత్రం ఆపక పోవడం విశేషం. ఈ ప్రక్రియను నిలుపుదల చేస్తే అబ్కారి శాఖకు మామూళ్లు తగ్గుతాయనే ఆలోచనతోనే ప్రోటోకాల్ పేరు చెబుతూ ఇటువంటి షాపులను ప్రోత్సహిస్తూ పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## అన్నీ తెలిసే జరుగుతున్నాయా..?

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులకు జిల్లాలోని వైన్ షాపులు నిర్వాహకులు చేసే అక్రమాలు, బార్ షాప్‌ల నిర్వాహకుల అడ్డగోలు వ్యాపారం, గొలుసుకట్టు దుకాణదారుల అధిక రేట్లకు మద్యం విక్రయాలు అన్నీ తెలిసే జరుగుతున్నాయనే వాదన ఉంది. కేవలం మామూళ్ల కోసమే లైసెన్స్ దుకాణదారుల ఆగడాలను మరుగునపెట్టి, లైసెన్స్ దుకాణదారుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్యం అమ్మకాలకు గొలుసు కొట్టు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపైనే కేసులు బనాయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాల జోలికి వెళకుండా గొలుసు దుకాణాలను లక్ష్యం చేసుకోవాల న్నట్లు అధికారులు నిర్ణయం తీసుకోవడం బాధాకరం.

## పట్టుకుంటే సంబంధం లేదు..

వైన్ షాప్ ల నుండి మీ ఊరికి వెళ్ళిన తర్వాత మీకు గిట్టని వారు ఎవరైనా కంప్లైంట్ చేసిన, అధికారుల నేరుగా వచ్చి పట్టుకున్న మీ ఇంటి వద్ద జరిగే ఇటువంటి సంఘటనలకు తమకు సంబంధం లేదని దానికి బాధ్యత మీదే అంటూ చేతులు దులుపుకుని మద్యం విక్రయాలు యధేచ్ఛగా సాగిస్తున్నారని గొలుసు కొట్టు నిర్వహణదారులు పేర్కొంటున్నారు. అయితే గొలుసు దాకాణాలకు మద్యం విక్రయాలు దొంగచాటుగా చేస్తూ గల్లా నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గొలుసు కుట్టు దుకాణదారులే నేరుగా అబ్కారి శాఖ అధికారులతో మాట్లాడుకుని మద్యం కొనుగోలుదారులు చేసే బ్రాండ్ లో ఉన్న రేట్లు కు సంబంధించి అదనంగా రూ.10 నుండి 50 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నట్లుగా సమాచారం.

## మద్యం గొలుసు దుకాణాలకు ఇచ్చే బాటిల్స్‌పై క్యూఆర్ కోడ్ లేబుల్ తొలగింపు..

గొలుసు కట్టు దుకాణాలకు దుకాణాల్లో మద్యం ఇచ్చే సమయంలో క్యూఆర్ కోడ్ లేబుల్ తొలగించి తమకేమి సంబంధం లేదని వైన్ షాపుల నిర్వాహకులు బుకాయిస్తు న్నట్లు తెలిసింది. దుకాణాల్లో లేబుల్ తొలగించి విక్రయాలు సాగిస్తున్న దుకాణ దారుల అడ్డగోలు తీరు వలనే గొలుసు దుకాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నట్లు గా తెలుస్తోంది. గొలుసు దుకాణాల్లో లభిస్తున్న మద్యం లేబుల్ లేకుంటే వారికి ఎక్కడి నుంచి వస్తుందో ఎక్సైజ్ అధికారులు ఆరా తీసినా కొన్ని సందర్భాలలో నిజాలు బయట పెట్టలేరు. క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించి గొలుసుకట్టు దుకాణాలపైన కేసులు బనాయిస్తే విక్రయాలు ఆగే అవకాశం ఉటుంది.లేబుల్ తొలగించిత మాత్రాన మద్యం దుకాణదారులు సత్యహరిశ్చంద్రులైపోరనే వాస్తవాలు గొలుసు కట్టు దుకాణం దారులకు ప్రజలకు అర్థమయ్యేలా ఆబ్కారీ శాఖ అధికారుల పనితీరు మెరుగుపరుచుకోవాల్సి ఉంది.



# కళ్లంతో సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ కార్యకలాపాలు అయిన క్లౌడ్ టెక్నాలజీ, డిజిటల్ బ్యాంకింగ్ మరియు వర్క్ ఫ్లో విభాగాలలో సహాయ సహకారిగా కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం ను అందించడం చేస్తారని కళాశాల చైర్మన్ కళ్లం మోహనరెడ్డి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఒప్పందం ను రాష్ట్రంలో కొన్ని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలు కు మాత్రమే కుదుర్చు కున్నాయి. కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ఒప్పందం ద్వారా ప్రముఖ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల లో వేతన రూపంలో ఇంటర్న్షిప్ అవకాశాలు పొందడమే కాకుండా ఇంజనీరింగ్ విద్యా భ్యాసం పూర్తి చేసిన తదుపరి ఉద్యోగాలు కూడా పొందుతారని కళాశాల డీన్- ఉపాధికల్పన విభాగం అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు తెలిపారు. ఈ ఒప్పంద పత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ కొండపల్లి చేతులు మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎం.ఎస్.ఎం.ఈ విభాగం సమన్వయ కర్త డాక్టర్ సతీష్, ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తమ సంతోషంను వ్యక్తం చేశారు.

# పరిశుభ్రతతో వ్యాధుల నుంచి రక్షణ

మొదటి పేజీ తరువాయి

పరిశుభ్రతపై అవగాహన కోసం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పొడి వ్యర్థాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశుభ్రమైన నగరాలు, గ్రామాలు సాధన దిశగా ప్రభుత్వం 2025 జనవరి నుంచి ప్రతినెల మూడవ శనివారం ఒక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోతే సంబంధిత ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలని, అవసరమైతే జిల్లా అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. విజిబుల్ క్లీన్ గా తీర్చిదిద్దేందుకు జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతుందన్నారు. గుంటూరు రూరల్ మండలంలో లాల్ పురం ను విజిబుల్ క్లీన్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులతో కలెక్టర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డి ఆర్ డి ఎ పీడీ విజయలక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కర్నాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తోట లక్ష్మి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సుభాని, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# గిరిజనుల విద్య, ఆరోగ్య, ఉపాధి, సమగ్ర అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి

గౌరవ దినోత్సవం వేడుకలను నిర్వహిస్తుందన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి 15 వరకు ఈ వేడుకలను నిర్వహించారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2049 విజన్ యాక్షన్ ప్లాన్ లో ఆనంద, ఆరోగ్య , సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా గిరిజనులకు సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గిరిధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సృజన, గిరిజన సంక్షేమ సంఘ నాయకులు చంద్ర నాయక్, సంజయ్ కందనాటి, బాపట్ల ఏసుబాబు, కొండగుంట కోటయ్య, రమావత్ కృష్ణా నాయక్, పసుపులేటి వరప్రసాద్, హేమలత, ఏవి పద్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



పెంచిన క్రీడా రిజర్వేషన్లను విద్యార్థుల ంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు వినుకొండ ఎమ్మె ల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 69వ అంతర్ జిల్లాస్థాయి బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్ క్రీడా సంబరాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. కాసేపు కబడ్డీ ఆడి అందరినీ అలరించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. తాను కూడా చిన్నప్పుడు కబడ్డీ క్రీడాకారుడిని అని, అప్పట్లో జోన్ వరకు ఆడినట్లు తెలిపారు. బంగారు పతకం సాధించిన గద్దె హరీష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పీఈటీలను నియమించకపోవడమే కాకుండా ఆడుదాం ఆంధ్రా నిధులు దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. విద్యార్థులంతా ఆంధ్రప్రదేశ్ తరఫులన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, బంగారు పతకాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రీడా సంఘాలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమలకు ఏపీ స్వర్గధామం

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామంగా మారిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే శనివారం ఓ పత్రికా ప్రకటనలో ఈ మేరకు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక అగ్రామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఐఐ సమ్మిట్ వేదికగా మారిందని చెప్పారు. రెండు రోజుల్లో పలు ప్రముఖ అంతర్జాతీయ%-%జాతీయ సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందాలను కుర్చుకుని రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అందించేందుకు చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటి వరకు ?5,22,471 కోట్ల పెట్టుబడులతో జరిగిన ఒప్పందాల ద్వారా 2,67,239 ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని వెల్లడించారు. విండ్%-%సోలార్ హైబ్రిడ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, బయోఫ్యూయల్స్, పంప్డ్ హైడ్రా స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, అగ్రివోల్టాయిక్స్, పునరుత్పాదక ఇంధన తయారీ వంటి ఆధునిక రంగాల వైపు ప్రపంచ దిగ్గజ సంస్థల ఆసక్తి రాష్ట్ర సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలనే తరిమికొట్టారని, దీంతో యువత భవిత అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. ఐదేళ్లపాటు ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి తీసుకురాలేకపోయిన జగన్ .. క్రెడిట్ చోరీ అని చౌకబారు విమర్శలు చేయడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# షుగర్ వ్యాధిపై సర్వే




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** షుగర్ వ్యాధిపై శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు సర్వే చేశారు. శనివారం మండలంలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో షుగర్ వ్యాది మరియు హైపర్ టెన్షన్ లకు సంబంధించిన సర్వే నిర్వహించారు.కార్యక్రమాల అమలు తీరు ను పర్యవేక్షించడానికి నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి దివ్య తేజోమూర్తి పరిశీలించారు.వారు విద్యార్థినీ విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పౌరులు అయినటువంటి విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని అందుకే దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో జాతీయ విద్యార్థి సేవా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శ్రీ కాకతీయ విద్యాసంస్థల జాతీయ సేవా విభాగం విద్యార్థులను శ్రీ కాకతీయ విద్యాసంస్థలు సెక్రటరీ %డ% కరస్పాండెంట్ దీవి లలిత బాబు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ అశోక్ బాబు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ షేక్ కరీం మరియు ఎం. వందనం బాబు లు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు.

# లెనిన్ నగర్ లో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం

## - శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం, పిల్లుట్ల రోడ్డు, లెనిన్ నగర్ లోని స్థూపం వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లెనిన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పరిసరాలను మునిసిపల్ కార్మికులతో కలిసి శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రాష్ట్రాన్ని గ్రీన్ గా పరిశుభ్రంగా ఉంచాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పరిసరాలు శుభ్రంగా ఉండటం అవసరం. ప్రభుత్వంతోపాటు ప్రజల సహకారం ఉండాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం, మనకు తెలియక కొన్ని చెట్లు నరికి వేస్తాం, మనకు తెలియక కొన్ని ధ్వంసం చేస్తుంటాం, మనం పీల్చే ప్రాణవాయువు చెట్లు ద్వారానే వస్తుందనీ మనం గుర్తించాం. అదేవిధంగా డ్రైనేజీ క్లీన్ చేసుకో%శీ%, అక్కడక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి మొలసి వాటిని క్లీన్ చేయకపోతే, వీటివల్ల దోమల బెడద పెరుగుతుంది. దోమల వల్ల మలేరియా, డెంగీ వస్తుంది. పరిశుభ్రంగా ఉంచుకోకపోతే సమస్యలు ఎలా వస్తాయో ఇదొక ఉదాహరణ అన్నారు. ప్రభుత్వం ఒకటే చేయటం కాకుండా.. ప్రజలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయటం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు, అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసి ఈ కార్యక్రమంనూ విజయవంతం చేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవట%శీ% మన చేతుల్లోనే ఉందని నిరూపించుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, మన చేతుల్లోనే ఉందని ఈ కార్యక్రమం సక్సెస్ చేయవలసిన అవసరం ఉంది. ఈ లెనిన్ నగర్ ప్రాంతం 2014 - 2019 ప్రాంతంలో చూస్తే.. దారి అంతా రాళ్లు నడవడానికి వీలులేని ప్రదేశంగా ఉన్న టైం లో మన ప్రభుత్వం నుండీ నిధులు తెచ్చి, సిమెంటు రోడ్లు వేయించా%శీ%, డ్రింకింగ్ వాటర్ తెచ్చాం, డ్రైనేజీ కట్టాం, ఇల్లు ఇచ్చాం, కరెంట్ పోల్స్ వేయించాం, గత 19 24 మధ్య పిడుగురాళ్ల ఎక్కడా అభివృద్ధి అనేది జరగలా మీ అందరి ఆశీస్సులతోటే మన ప్రభుత్వం వచ్చి మళ్లీ పిడుగురాళ్ల అభివృద్ధి జరుగుతుంది. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మనం నిలబెట్టుకుంటూ అభివృద్ధిలో మనం ఎప్పుడూ ముందుకు వెళుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పత్రికా విలేకరులు, ప్రజలకు పేరుపేరునా నా ధన్యవాదాలన్నారు. ఆనంతరం ప్రతీ ఒక్కరు తాము నివాసం వుండే పరిసరాలను పరిశుభ్రం చేయటం కోసం నెలలో ఒకరోజు కేటాయించి పరిసరాలను శుభ్రం పరుచుకుని అనారోగ్య సమస్యల బారిన పడకుండా చూసుకోవాలని శాసనసభ్యులు యరపతినేని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " ప్రతిజ్ఞ చేయించటం జరిగింది.

# కార్తీక మాసం వనభోజనాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం ఆకురాజు పల్లి లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీక ఏకాదశి సందర్భంగా వంకాయల లక్ష్మీనారాయణ వీధిలోని ఆర్య వైశ్యులు వనభోజనా కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో శివలింగాకారంతో రంగవల్లికలేసి దీపాల అలంకరణ నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి కార్తీక భోజనం నిర్వహించారు. ముందుగా ప్రసన్నాంజనేయ స్వామి వారికి రామలింగేశ్వర స్వామి వారికి శ్రీరామచంద్రమూర్తికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ దంపతులు, కొత్త గజపతిరావు, కొత్త శంకర్రావు, గోపవరపు కృష్ణమూర్తి, చిట్టిప్రోలు శ్రీనివాసరావు దంపతులు కొత్త శంకర్రావు దంపతులు, కొత్త శ్రీనివాసరావు దంపతులు, ఆరేటి బాబురావు దంపతులు లఘువరపు గురువులు కుమారుడు తదితర ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# మాచవరంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర పై ర్యాలీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అంగనవాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కార్యదర్శి కోటేశ్వరరావు సూచించారు అలాగే విద్యార్థులు భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై ప్రతిజ్ఞ నిర్వహించారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవం నిలబెట్టిన మహనీయులు ఎన్టీఆర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు దక్కుతుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని చిన్నరావురు రావి చెట్టు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఆయన తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు తెనాలిలో ఏడాదిపాటు నిర్వహించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి సులోచన, రాఘవరావు, రవీంద్రనాథ్, వెంకటేశ్వరరావు, చిన్ని, సుజాత, పద్మ, జ్యోతి.

# గ్రంథాలయాల వలన చిన్నారులకు మేధోసంపత్తి వృద్ధి

## - ఎంపీడీవో దీప్తి



**తెనాలి, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన, ర్యాలీ నిర్వహించినట్లు కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత తెలిపారు. శనివారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెనాలి మండల అభివృద్ధి అధికారిణి అత్తోట దీప్తి మాట్లాడుతూ గ్రంథాలయాలలోని మంచి పుస్తకాలు చదివే అలవాటు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఎంతో ఉన్నతంగా ఎదిగేందుకు దోహద పడుతుందని చిన్నచిన్న కథల పుస్తకాలు మొదలు మహనీయుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా విజ్ఞానవంతులు కాగలరని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో విద్యార్థులతో కలిసి వివిధ రకాల పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ వారోత్సవాల ద్వారా గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకుని మహిళా బాలల గ్రంథాలయాన్ని సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సిహెచ్ శ్రీదేవి, మెప్మా సి ఎం ఎం విజయలక్ష్మి,, హరికిషన్, చిత్రలేఖన ఉపాధ్యాయులు అలపర్తి వెంకటేశ్వరావు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తిరుపతమ్మ అమ్మవారికి లక్ష గాజుల పూజ



అమ్మవారి మాలధారణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సైదులు స్వామి

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం నాలుగో ఆదివారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు లోని శ్రీ తిరుపతమ్మ వారికి లక్ష గాజుల పూజ జరుగుతుందని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు స్వామి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే అమ్మవారికి లక్ష గాజుల పూజ ప్రారంభం అవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి లక్ష గాజుల పూజ లో పాల్గోని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. అధేవిదంగా కార్తీక మాసం లో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటే తాము ఆనుకున్న కార్యములు నేరవేరతాయని సైదులు స్వామి తెలిపారు. ఆలయ ప్రధాన పూజారులు మర్రిబోయిన సూరిబాబు,మర్రిబోయిన వెంకట ప్రసాద్ స్వాములు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారని సైదులు స్వామి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి లక్షా గాజుల పూజ లో పాల్గోని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# పుస్తక పఠనం ద్వారా లక్ష్యాలు సాధించవచ్చు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పుస్తక పఠనం ద్వారా అనుకున్నా లక్ష్యాలు సాధించవచ్చునని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ తెలిపారు. శనివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన పెదకూరపాడు గ్రంథాలయ అధికారి మహమ్మద్ ఆలీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - ఎంపీడీవో సాయి లీల



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని పెదకూరపాడు ఎంపీడీవో సాయి లీల అన్నారు. మండలంలోని తాళ్లూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పరిశుభ్రతపై చేయవలసిన పనులు గురించి వివరించారు. మానవహారం నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మన్యం వీరుడు గిరిజన నాయకుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లచెరువు మూడు బొమ్మల సెంటర్ వద్ద బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్టీ మోర్చా నాయకులు కొర్ర శ్రీనివాస్ దార అంబేద్కర్, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్ మాధవరావు, కారంశెట్టి రమేష్, తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ పద్మనాభరావు వీరమణింద్ర కంచర్ల రాజేష్ గాలేటి బాబు అప్పిశెట్టి రంగారావు కామేపల్లి వెంకటేశ్వర్లు సూర్యనారాయణ రాజు కృష్ణారావు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బండారు శ్రీనివాసరావును పరామర్శించిన పిన్నెల్లి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం 24వ వార్డు నివాసి బండారు చెన్నయ్య కుమారుడు బండారు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మెరుగైన వైద్య సేవల కోసం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయపడ్డ నాయకుడికి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయాల విజ్ఞాన భాండాగారాలు..

### "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో" అంటున్న జేసి అశుతోష్ శ్రీవాత్సవ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే మాదిరిగా ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకుని భావి భారత పౌరుల్లాగా ఎదగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పిల్లలకు వివరించడం జరిగినది. 58వ గ్రంథాలయ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో "పుస్తక ప్రదర్శన కార్యక్రమం "నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసి అశుతోష్ శ్రీవాత్సవ హాజరై ప్రారంభించారు. జేసి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకొని విజ్ఞానవంతులుగా మారాలన్నారు. సమాజంలో పుస్తకం విలువ ప్రత్యేకమైనదని ఇలాంటి పుస్తకం నిలయమే గ్రంథాలయం అని గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ఎందరో గొప్పవారయ్యారని దేశ సంస్కృతికి ఉన్నతకి గ్రంథాలయాలు పట్టుకొమ్మలని విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయాలు అంటే తనకు ఎంతో ఇష్టమని విద్యార్థులకు ఏ అవసరమైన తప్పకుండా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రంథాల సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి చేపట్టిన వినూత్న సేవలు గురించి వివరించారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర, వేసవి విజ్ఞాన శిబిరాలు, చదవడం– మాకిష్టం, పఠనాసక్తి– సభ్యత్వ నమోదు పెంచుట, గ్రంథాలయాలు –కంప్యూటరీకరణ పుస్తకాలు కొనుగోలు, దాతల సహాయకారంతో గ్రంథాలయాల అభివృద్ధి గురించి వివరించారు. జూనియర్స్ విభాగాల వారికి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర అనే అంశంపై సీనియర్స్ విభాగంలో వారికి, గ్రంథాలయ ఉద్యమకారులు గ్రంథాల ఏర్పాటు అనే అంశంపై డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహణలో వ్యాస రాసన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలకు సుమారుగా 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల రూన్సీ లక్ష్మి, విశ్రాంతి ఉద్యోగి ఎం.ఎస్ సుభాని, గ్రంథాలయ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలు సహకరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ జాగారపు రామ అప్పలనాయుడు కోరారు. శనివారం నిర్వహించిన స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జేఎంజే మహిళా కళాశాల విద్యార్థులకు పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక పరిశుభ్రతలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. స్వచ్ఛంద్ర స్వచ్ఛ తెనాలిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ మొవ్వ ఏసు బాబు, అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యతో జీవనోపాధి

### దంత వైద్యులు శివరామకృష్ణ




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతోపాటు సాంకేతిక విద్యను నేర్చుకుంటే జీవితంలో స్థిరపడే అవకాశం ఉంటుందని పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యులు శివరామ కృష్ణ అన్నారు. శనివారం టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ,హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు శివరామకృష్ణ, తేజస్విని లు పాల్గొన్నారు. డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ భవిష్యత్ పట్ల భరోసాను కల్పించేదే విద్య అని అలాంటి విద్యను త్రికరణ శుద్ధిగా అభ్యసించి స్థిరపడాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిలో ముఖ్యమైనది విద్యా హక్కు ముఖ్యమైనదని అని అన్నారు. ఈ కార్యక్రమానికిటీచర్ మస్తాన్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షత వహించారు. ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందము దయాసాగర్ శ్రావణి హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారణకై మేమెంతో మాకు అంత నినాదంతో యునైటెడ్ బిసి ఫ్రంట్ ఏర్పాటు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత లేని ప్రతి కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం మరియు బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వేదిక ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించి, బీసీకులాల ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ స్థితిగతులను తెలుసుకొని బీసీల హక్కుల కోసం మరియు రాజకీయ ప్రాధాన్యత కోసం బీసీ వేదికను "యునైటెడ్ బీసీ ఫ్రంట్" గా ఏర్పడటం జరిగింది అని యునైటెడ్ బిసి ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పావులూరి హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశానికి బీసీ ఐక్యవేదిక నాయకులు ఇంటూరి బాబ్జి నంద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని కులాలను అసెంబ్లీ మరియు పార్లమెంట్ లోకి తీసుకొని పోవటానికి ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని అనేక బీసీ కులాలకు రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా చట్టసభలో వారి సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధనకై పనిచేసేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. బీసీ వేదిక నాయకులు అందరూ కలిసి యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగిడి సాంబశివరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా గొల్లపల్లి లలిత్ ప్రజాపతి, ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ బిసి ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో 10 లక్షల సభ్యత్వాలు నమోదు చేసుకొని రాష్ట్ర రాజధానిలో లక్ష మందితో బీసీ గర్జన ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం అందించడమే యునైటెడ్ బీసీ ఫ్రంట్ లక్ష్యమని ముఖ్యంగా బీసీల ప్రధాన సమస్యలైన జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, బీసీలకు బీసీ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం, ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని కులాలకు రాజ్య రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారికి రాజ్యాధికారం అందించడం, మేమెంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు రాజ్యాధికారం అందించడమే అంతిమ లక్ష్యంగా అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు నాగిడి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని, రాష్ట్రంలోని పార్టీలు బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని ఇకనుండి ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో యునైటెడ్ బీసీ ఫ్రంట్ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనే బీసీల రిజర్వేషన్స్ సరిగా జరగలేదని దళితులకు జనాభా ప్రాతిపదికిన విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయాలలో రిజర్వేషన్స్ కల్పిస్తే బీసీలకు మాత్రమే క్రిమిలేయర్ పెట్టటం మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించకపోవటం వలననే బీసీలకు కల్పించిన రిజర్వేషన్స్ ఉపయోగపడటం లేదని బీసీలకు రాజ్యాధికారం దక్కితేనే వారి హక్కులు సాధించుకోగలుగుతారని అన్నారు. దేశావ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టాలని బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించి భారత రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో పెడితేనే బీసీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామకృష్ణ, మణికంఠ రాంప్రసాద్, వివిధ బీసీకుల సంఘాల నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణతో ఆదాయం, ఆరోగ్యం, ఆహ్లాదం

### శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో పి రత్నం






**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** వ్యర్థాలను సరిగ్గా నిర్వహించడం ద్వారా ఆదాయం, ఆరోగ్యం, ఆహ్లాదం లభిస్తుందని ఎంపీడీవో పి రత్నం అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఐటిసి, అసిస్ట్ సంతల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దనే చెత్తను తడి, పొడిగా వేరు చేసి నిర్వహణ కేంద్రానికి తరలిస్తే అక్కడ సరైన పద్ధతిలో నిర్వహించి తడి చెత్త నుంచి ఆదాయాన్ని, పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని, గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అన్నారు. వ్యర్థాలను కుళ్ళబెట్టి సేంద్రియ ఎరువును ఉత్పత్తి చేయవచ్చని ఆయన వివరించారు. అసిస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఘన ద్రవ వ్యర్థాలు నిర్వహణపై అవగాహన కల్పించారు.గ్రామాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి పొడి చెత్తలుగా వేరు చేసి హరితరాయబారులకి అందించాలన్నారు. ద్రవ వ్యర్థాలను కూడా సోక్ పిట్లు ద్వారా కమ్యూనిటీ పిట్స్ ద్వారా వాటి యొక్క నిర్వహణ కూడా చేసి గ్రామాలలో రహదారులపై ఖాళీ ప్రదేశాలలో పారకుండా మురుగునీటి కాల్వ లోనే ఏ అడ్డంకులు లేకుండా లేకుండా ప్రవహించేలాగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు.అసిస్ట్ ట్రైనర్ సిహెచ్ బొల్లయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం అందించిన స్వచ్ఛ రథాలను ఉపయోగించుకొని గ్రామాలలో పొడి చెత్త లేకుండా, బహిరంగ ప్రదేశాల్లో పడ వేయకుండా పరిశుద్ధ గ్రామాలుగా ఉండాలని తెలియజేశారు. వ్యర్థాల సేకరణలో జాగ్రత్తలు తెలియజేసి,ఐఇసి మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మణి రాజు , ఎంపీడీవో కార్యాలయ ఏవో ఎం శ్రీనివాసరావు, కే హీరో లాల్, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచులు, పొదుపు సంఘాల సభ్యులు, సీఆర్పీలు, సి ఓ అనిల్ కుమార్, ఏసోబు,పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పాముకాటుతో మండలంలోని లింగగుంట్ల గ్రామానికి చెందిన షేక్ కోదన్ బి (45) మృతి చెందిందిన ఘటన శనివారం ఉదయం జరిగింది. తమ పొలంలో ఆమెతోపాటు ఐదుగురు కూలీలతో కలిపి ప్రత్తి తీస్తున్న క్రమంలో త్రాసు పాము కాటేసినట్లు ఆమె గమనించింది. వెంటనే తమతో పాటు ఉన్న తన బంధువులు పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ సాధ్యం కాదని సత్తెనపల్లి సిఫార్సు చేశారు. వారు అక్కడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయినప్పటికే ప్రాణం పోయిందని డాక్టర్ నిర్ధారించారు.ఈ సంఘటనతో ఆ గ్రామమంతా భయాందోళనతో దిగ్భ్రాంతి చెందారు. అంద రితో కలిసిమెలిసి మాట్లాడే ఆమె కళ్ళముందే మరణించడం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్రకాష్



**పెదకాకాని మేజర్ న్యూస్:** జిల్లా స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల ప్రకాష్ బాబు అన్నారు. శనివారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి, పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదియాల మల్లికార్జున్ రెడ్డి సూచనలతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నేతృత్వంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాలను కలుపుకొని, పెద్దలు సూచనల మేరకు పనిచేస్తానని తెలిపారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు అన్నారు. వచ్చే 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకునా సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

## ఏపీ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు పారేపల్లి మహేష్




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు పారేపల్లి మహేష్ అన్నారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బీసీ జనగణన- వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు. అందులో భాగంగా హైకోర్టు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్ - పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా,సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, యువజన ప్రధాన కార్యదర్శి ధనుంజయ రావు, మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మి,దానాగౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మాచర్లలో స్వచ్ఛతకు పోలీసులే అగ్రగామి



**మాచర్ల మేజర్ న్యూస్ :** స్వచ్ఛత అంటే ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని అర్బన్ సీఐ టి.వెంకట రమణ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం లో భాగంగా మాచర్ల పోలీస్ స్టేషన్ పరిసరాలు, పార్కింగ్ స్థలాల్లో పోలీసులు స్వయంగా శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణం స్వచ్ఛంగా ఉండేందుకు పోలీసు శాఖ ముందుండి ఆదర్శంగా నిలుస్తోందని సీఐ వెంకటరమణ అన్నారు. పర్యావరణ హితం, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ శుభ్రత పట్ల బాధ్యత వహించాలని ఆయన సూచించారు.

# వినుకొండ పట్టణంలోని గిరిజన పాఠశాలలో మైక్ సెట్ ను బహూకరించిన నాగార్జున



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో గిరిజన బాలుర పాఠశాల నందు నాగార్జున, మైక్ సెట్ స్కూలుకి అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సలాం ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పివి. సురేష్ బాబు, గోళ్ల కరిముల్లా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే ఒక ఆశయంతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దూళ్ల నాగార్జున ని అభినందించడం జరిగింది పాఠశాల అభివృద్ధి శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సహాయ సహకారాలతో చేస్తామని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని తెలియజేశారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులని కోరారు.

# కేఎల్ యూ లో పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి వడ్డేశ్వరం లోని కెఎల్ యూనివర్సిటీ లోని పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో, పలు సంస్థల్లో పలు హోదాల్లో ఉన్నటువంటి వారికి, వారు సాధించిన విజయాలకు గుర్తుగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్య తెలిపారు. ప్రతి సంవత్సరం అలుమ్ని అవార్డ్స్ ఇదే విధంగా నిర్వహించి తమ పూర్వ విద్యార్థులను సత్కరించుకుంటామని ఆమె తెలిపారు. తమ విద్యార్థులు ఇంత ఎత్తుకు ఎదగటం తమకి గర్వకారణమన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్ధ సారధి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పలు ఎంఎన్ సి కంపెనీలలో వివిధ హోదాల్లో దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులును చూస్తుంటే తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఇలాగే తమ పూర్వ విద్యార్థులు మరింత ఎత్తుకి ఎదిగి, మరిన్ని హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్య ను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులుకు అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. పలు విధాలుగా పూర్వ విద్యార్థులును ప్రోత్సహిస్తున్న పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్యను అభినందించారు. పూర్వ విద్యార్థుల పురస్కారాల ప్రదానోత్సవం అనంతరం మాట్లాడుతూ తమని కెఎల్ యు ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. అదే విధంగా యూనివర్సిటీ కి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎఐ టెక్నాలజీ , రోబోటిక్స్, డేటా సైన్స్ , మిషన్ లెర్నింగ్ వంటి కోర్సుల్లో ఎలా ప్రావీణ్యం సాధించాలనే విషయాలతో పాటు అవకాశాలు ఎలా అందిపుచుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులును తమకి టెక్నాలజీ రంగంలో ఉన్న వివిధ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడును ఇచ్చే విత్తనాలను సాగు చేయాలి

## ఎన్జీరంగా వ్యవసాయ విస్తరణ సంచాలకులు శివన్నారాయణ

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** రైతులు తెగుళ్ల ను తట్టుకొని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను ఇచ్చే విత్తనాలనే సాగు చేసుకోవాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఇ శివన్నారాయణ అన్నారు. శనివారం ఆయన పల్నాడు ఏరువాక కేంద్రం పరిధిలో ఉన్న యడ్లపాడు,ముప్పాళ్ళ మండలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పలు పంటల్లో ఉన్న తెగులు లక్షణాలను ,తట్టుకునే విత్తనాలను గురించి వివరించారు. పల్నాడు జిల్లాలో 125 నుండి 130 రోజుల కాలపరిమితీ కలిగిన పంటలకు పురుగులు, తెగులను తట్టుకునే సన్న రకాలుగా ఎంఎల్ఆర్ 3468, ఎంటి యు 14 26 రకాలము సాగు చేయాలని సూచించారు. కృషి అనుభవ పథకములో భాగంగా చాగంటి వారి పాలెం, నార్నె పాడు గ్రామాల్లో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం నగేష్ , ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి వి సత్య గోపాల్, ముప్పాళ్ళ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మంగళగిరి వైపు మరో అడుగు

## మార్కెట్ యార్డ్‌లో ఏ టి బి మిషన్లను ప్రారంభించిన అధికారులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత మంగళగిరి లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, మంగళగిరి పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతు బజార్ వద్ద ఏటిబి ( ఎనీ టైం బ్యాగ్ మిషన్) మిషన్లను శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అలీంభాష, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నల్లగొండ పరమేశ్వరావు, బైరబోయిన పద్మావతి, బైరబోయిన శ్రీనివాసరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు, పట్టణాన్ని శుభ్రంగా%-%హరితంగా మార్చేందుకు ఈ ఏటిబి మిషన్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణహిత బ్యాగులను వాడాలని సూచించారు.ప్లాస్టిక్ క్యారిబ్యాగులు నేలలో కలిసి పోవడానికి వందేళ్లకు పైగానే సమయం పడుతుందని, వాటి ప్రభావం నేల సారాన్ని తగ్గించడం నుంచి జంతువుల ప్రాణాలను హరిస్తున్న దాకా ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ స్థానంలో, పర్యావరణ రహిత, క్లాత్ బ్యాగులు వాడాలని,వంటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను తప్పనిసరిగా ఉపయోగించాలని వారు సూచించారు. ఏటీబి మిషన్లలో పది రూపాయల కాయిన్ వేస్తే బ్యాగు వస్తుందని వారు తెలిపారు.శుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఫోక్సో కేసులో నిందితులు అరెస్ట్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్న యువకుడితో పాటు అతనికి సహకరించిన తల్లి, అమ్మమ్మను అరెస్ట్ చేసినట్లు సౌత్ జోన్ డీఎస్పీ జి భానోదయ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెంగళయపాలెం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ కు వెళ్లి రాలేదని ఫిర్యాదు అందినట్లు చెప్పారు. బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు ఇద్దరు వ్యక్తులు బాలికను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లినట్లు గుర్తించారు. నెల్లూరు జిల్లాకు చెందిన బన్నీ అనే యువకుడు బాలికను తీసుకువెళ్లినట్లు గుర్తించారు. కేసులో నిందితుడిని, అతనికి సహకరించిన తల్లి, అమ్మమ్మను అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి చెప్పారు. నిందితుడికి సహకరించిన అతని స్నేహితుడు పరారీలో ఉన్నాడని చెప్పారు. పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం మిస్సింగ్ కేసును త్వరి తగతిన చేదించిన సీఐ కే వంశీధర్, పోలీసు సిబ్బందిని డి.ఎస్.పి జి భానోదయ అభినందించారు.

# పిల్లల పార్కు ఆహ్లాదకరంగా ఉండాలి

## చిన్నారుల పార్కును ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చిన్నారులు ఆడుకునే పార్కు ఆహ్లాదకరంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం గుంటూరు రోడ్డు లో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి నందు ప్రత్యేక పూజలలోపాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణమునందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి చిల్డ్రన్స్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు దరువపూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, స్థానికులు తదితరులున్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార ముఠాపై దాడి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న వ్యభిచార ముఠా రాకెట్ను పెదకాకాని పోలీసులు చక్యంగా శనివారం దాడి నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు పెదకాకాని సిఐ నారాయణస్వామి తెలిపిన వివరాల ప్రకారం నంబూరు గ్రామానికి చెందిన విజయభాస్కర్ నగర్ లో నివాసముంటున్న మేడ సంపత్ అమ్మ అనే మహిళ వ్యభిచార గృహాన్ని నడుపుతూ వ్యభిచారంలో పాల్గొనే మహిళలకు ఆశ్రయం కల్పిస్తూ విటులను రప్పించి వ్యభిచారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు ఈ దాడిలో వ్యభిచార నిర్వాహక గృహ ప్రధాన నిందితురాలు సంపతమ్మతో పాటు షేక్ ఫాతిమా భవాని అనే ఇద్దరు మహిళలను బొర్రా వెంకట శివ నాగ మల్లికార్జునరావు, షంషేర్ వలీ అను పురుషులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2000 రూపాయల నగదు కామసూత్ర కండోమ్ పాకెట్లు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు ప్రధాన నిందితురాలు మేడ సంపతమ్మపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బంగారం తీసుకుని ఇవ్వలేదంటూ ఫిర్యాదు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** బంగారం తీసుకుని తిరిగి ఇవ్వలేదంటూ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో పలువురు బంగారం వ్యాపారస్తులు శనివారం ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి నగర పరిధిలో షరాఫ్ బజారులోని డి. సతీష్ అనే వ్యాపారి తీగల మిషన్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పలువురు బంగారు వ్యాపారస్తుల వద్ద సుద్దరూపంలో బంగారం తీసుకుని వాటిని తీగలుగా మార్చి ఇస్తూ ఉంటాడు.ఈ క్రమంలో మంగళగిరి పట్టణానికి చెందిన జి. చంద్రశేఖర్ 200 గ్రాములు,వీరాస్వామి 35 గ్రాములు,వాసు 150 గ్రాములు, పూర్ణ 65 గ్రాములు సుద్దరూపంలో తీగలుగా మార్చి ఇవ్వమని కొన్ని రోజుల క్రితం సతీష్ కు ఇచ్చారు. తిరిగి అడుగుతున్న క్రమంలో జాగుచేస్తుండడంతో వ్యాపారస్తులు ఆరా తీయగా కొన్ని రోజుల క్రితం ఉన్న ఇల్లు మారి వేరే ఇంటికి అద్దెకు వెళ్లినట్లు తెలుసుకున్నారు. తాము ఇచ్చిన బంగారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తుండడంతో అనుమానం వచ్చి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వీరే కాక పలువురు వ్యాపారస్తులు కూడా కొంత బంగారం ఇచ్చారని సమాచారం. అయితే సతీష్ మాత్రం తనకు మోసం చేసే ఉద్దేశ్యం లేదని, వీరు బంగారం సుద్ద ఇచ్చి పదిరోజులు కూడా అవడం లేదని,ఎవరి బంగారం వాళ్లకి ఇచ్చేస్తానని,పలువురికి బంగారం తిరిగి ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## వివిధ ప్రాంతాలలో జరిగిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీలు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టే హైజెనిక్ థీమ్ మేరకు విస్తృతంగా అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నగరంలో వార్డ్ ల వారీగా జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, గృహ పరిశుభ్రత, చెత్త వేరు చేయడం, దోమల నియంత్రణ, నీటి నిల్వల పరిశుభ్రత, కాలనీల పరిసరాల శుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు జరిగాయన్నారు. అన్ని వార్డుల్లో కార్పొరేటర్లు, కాలనీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచదానికి సభలు ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్తను వేరు చేయడం, ఇంటి, బాత్రూం, కిచెన్ పరిశుభ్రత, దోమల నివారణ చర్యల పై ప్రజలకు సూచనలు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రచార ర్యాలీలు నిర్వహించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక తరగతులు, చేతులు కడుక్కోవడం పై ప్రదర్శనలు నిర్వహించారన్నారు. పరిశుభ్రత ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అని, 'స్టే హైజెనిక్' అలవాట్లు నగర ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, నగరాన్నిపరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




## శివాలయంలో శివనామ అర్ధ ఏకాహం





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శివభక్త బృందం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 28వ శివనామ అర్ధ ఏకాహం భజనలు ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శ్రీమతి అనిత దంపతులు స్వామివారి అఖండ దీపం వెలిగించి శివనామ అర్ధ ఏకాహం భజనలు ప్రారంభించారు. అనంతరం మన్నెం దంపతులు మాట్లాడారు. గత 28 సంవత్సరాల నుంచి ఆలయంలో శివ భక్త బృందం ప్రతి ఏడాది కార్తీక బహుళ ఏకాదశి పర్వదినాన శివనామ అర్ధ ఏకాహం భజనలు నిర్వహిస్తున్నారన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మరుచటి రోజు ఉదయం 6 గంటల వరకు 12 గంటల పాటు శివనామ ఏకాహం భజనలు జరుగుతాయన్నారు. 16వ తేదీన భజనలు చేసిన భక్త బృందాలను సత్కరించడంతోపాటు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, శివ భక్త బృందం ప్రతినిధులు వంకం నాగమయ్య, తాడేపల్లి శివప్రసాద్, గోపాలకృష్ణ, కొల్లి గోవిందు, మాదాను శివమ్మ, గోలి యుగంధర్, మారం శివ మల్లేశ్వరరావు, మున్నంగి రామిరెడ్డి, గోవాడ రవి, గుండా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.50లక్షలతో యర్రబాలెం పారిశ్రామిక వాడకు విద్యుత్ వెలుగులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడ వీధులు రాత్రి వేళల్లో కాంతులీనుతున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) సహకారంతో సుమారు రూ. 3.50లక్షలతో పారిశ్రామిక వాడలోని ఆయా వీధుల్లో విద్యుత్ తీగెలతో పాటు 40 విద్యుత్ లైట్లు అమర్చారు. దీంతో పారిశ్రామిక వాడ వీధులు విద్యుత్ కాంతులీనుతున్నాయి. అంతక ముందు రాత్రి వేళల్లో కొందరు యువకులు పారిశ్రామికవాడలోని రహదారులపై బహిరంగంగా మద్యం సేవించడంతో పాటు మత్తులో తరచూ వీధిలైట్లు పగులగొట్టేవారు. దీంతో పారిశ్రామిక వాడలోని రహదారులు చీకటిమయంగా ఉండేవి. ఈ చీకటిలోనే కొందరు యువకులు రహదారులపై కూర్చొని మద్యం సేవించడం ఆనవాయితీగా మారింది. అదేమని అడిగిన పరిశ్రమల యజమానులతో మద్యం బాబులు వాగ్వివాదానికి సైతం దిగేవారు. దీంతో పరిశ్రమల యజమానులు కొంతకాలం మిన్నకుండిపోయారు. అయితే కాల క్రమేణా పారిశ్రామికవాడలో విద్యుత్ లైట్లు కనుమరుగు కావడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఐలా సహకారంతో పారిశ్రామికవాడలోని వీధుల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళ మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్టపడటంతో పాటు చీకట్లో రాకపోకల ఇబ్బందులు తీరాయి. కాగా రాత్రి వేళ పారిశ్రామిక వాడ ప్రాంతంలో మంగళగిరి రూరల్ పోలీసులు ప్రత్యేక బీటు ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని పలువురు పరిశ్రమల యజమానులు కోరుతున్నారు.

# పర్యావరణం, పరిశుభ్రత పరంపర అలవాటుగా మారాలి

చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రతి ఒక్క కుటుంబంలో పర్యావరణ స్పృహ, పరిశుభ్రత అనేవి పరంపర అలవాటుగా మారాలని పిలుపునిచ్చారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. భవిష్యత్ తరాలకు మెరుగై న సమాజం, ప్రశాంత వాతావరణం కోసం అవి తప్పనిసరిగా పేర్కొన్నారాయన. వినుకొండ కారంపూడి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విద్యార్థులు, సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలోనూ ఎన్నడూ లేని రీతిలో అయిదేళ్ల వైసీపీ పాలనలో చెత్తపై పన్ను వసూలు చేశారని, పైగా 80 లక్షల మెట్రిక్ టన్నుల మేర చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రావడంతోనే చెత్త పన్ను రద్దు చేయడంతో పాటు వాళ్లు వదిలేసి పోయిన చెత్తనూ తొలగించామన్నారు. ఆరోగ్యాన్ని సాధించాలంటే పరిశుభ్రత ఉండాలని, అందులో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ పాటించాలని, భావితరాలకు పరిశుభ్రత వారసత్వంగా అందజేయాలని, అందులో భాగంగానే పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కాలుష్య నివారణకు తోడ్పడాలని, తద్వారా ఆరోగ్యం కాపాడుకోవడమే కాక భావితరాలకూ కాలుష్య రహిత సమాజ అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయం, రోడ్ల మీద ఇలా అన్నిచోట్లా పరిశుభ్రతే కనిపించాలని, స్వచ్ఛమైన, పచ్చనైనా, ఆరోగ్యకరమైన రాష్ట్రం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించి భావితరాలకు అందించాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని అలాంటి వ్యక్తి నాయకుడిగా లభించడం అందరు చేసుకున్న అదృష్టమన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్, రాష్ట్రంలో వినుకొండను తీర్చిదిద్దాల నే సీఎం చంద్రబాబు, తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలోని పుస్తకాల ప్రదర్శన



**గురజాల మేజర్ న్యూస్:** పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా రెండవ రోజున శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు గ్రంథాలయ అధికారి సిహెచ్ హేమ భార్గవి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం సుశీల పుస్తక పఠన ఆవశ్యకతను వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుస్తక పంపిణీ ఏజెంట్లు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంపీపీ షేక్. జబీన్ ప్రారంభించి ప్రసంగించారు. పుస్తక పఠనంవిద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారుఈ. కార్యక్రమంలో. విశ్రాంత ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాద్ ,గద్దె .రవీంద్ర ,ఏ .ధనుంజయ, డి .వెంకటేశ్వరరావు, ఏ. భూషయ్య ,గ్రంథాలయ ఇన్చార్జి. బి . జ్యోతి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువపత్రాల కోసం ప్రజల్ని కార్యాలయాల చుట్టు తిప్పొద్దు

- అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలి
- అర్జీల్ని సచివాలయ ఇన్‌ఛార్జులు బాధ్యతగా తీసుకోవాలి
- ప్రజా సమస్యలు, అభివృద్ధిపై సమీక్షలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం మొత్తంలో ఎక్కడా కూడా ధ్రువపత్రాల కోసం ప్రజల్ని పదేపదే ప్రభు త్వ కార్యాలయాల చుట్టూ తిప్పే పరిస్థితులు ఉండకూడదని స్పష్టం చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలసికట్టుగా పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. గత ఎమ్మెల్యే ఎలా దుర్భాషలాడారో అందరూ చూశారని, కానీ తమ సంస్కారం అది కాదని, ఉద్యోగులను గౌరవిస్తామని, ప్రేమిస్తామని, సహకారం అందిస్తామని, కష్టాల్లో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. తనతో పాటు కూటమి నాయకుల సహాయ సహకారం కూడా అధికారులకు ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడు ఉంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో వినతుల విషయంలో జవాబుదారీతనంలో వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. వినుకొండ పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో శనివారం ఆ మేరకు చీఫ్ విప్ జీవీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందించాల్సిన సేవలు, పట్టణ అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. అనం తరం మాట్లాడుతూ ధ్రువపత్రాల కోసం ప్రజలను పదేపదే తిప్పకుండా సకాలంలో సేవలు అందించాలని, అందుకు సచివాలయాల ఇన్‌ఛార్జులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇదే విషయంపై సమావేశాలు ఏర్పాటు చేసి సిబ్బందికి స్పష్టంగా చెప్పాలని, ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలో విధివిధానాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వార్డు, బూత్‌లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఎవరైనా అవినీతి జలగల్లా ప్రజలను ఏడిపిస్తే కఠిన చర్యలు తప్పవని, బదిలీనే కాక సస్పెండ్ చేసేవరకు వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. యువ పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలన్న చంద్రబాబు పిలుపుతోనే నాడు తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఆ రోజు నుంచీ ప్రజలకు సేవచేయాలన్న ఒకేఒక్క లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తనకు వచ్చే వందల కోట్ల ఆదాయం కంటే కూడా జన్మభూమి రుణం తీర్చుకోవడమే ముఖ్యమని, ఇప్పటికీ కూడా రాత్రింబవళ్లు పనిచేయడానికి కారణం ఆ తపనే అని చెప్పారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు లక్ష్యం మేరకు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనతో పాటు వినుకొండ పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.

# ఆర్‌పిఎఫ్ రిజర్వ్ సిఐ సతీష్ హత్య కేసులో ముద్దాయి లను వెంటనే అరెస్టు చేయాలి

జాతీయ బిసి బహుజన ఫ్రంట్



**పాతగుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు స్థానిక బీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది పరకామణి అవినీతి కేసులో ఫిర్యాదు చేసిన జి ఆర్ పి ఎఫ్ సి ఐ సతీష్ కుమార్ హత్య కేసులో ముద్దాయిలు ఎంతటి వారైనప్పటికీ వెంటనే అరెస్టు చేయాలని కేసును సిబిసిఐడికి అప్పగించాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సతీష్ తలపై గట్టిగా బాదినట్లు ఉన్న గాయాలను పరిగణలో తీసుకొని అన్ని కోణాలలో దర్యాప్తు జరపాలని అన్నారు బడుగు బలహీన వర్గాలు చెందిన సతీష్ కుమార్ హత్య కుట్రపూరితమైనదని నిజాలను నిగ్గు తేల్చాలని ఈలాంటి హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు ఎం.రాఘవులు వట్టికూటి సాంబయ్య తదితరులు పాల్గొన్నవారిలో వున్నారు

# ఇష్టకామేశ్వరి దేవాలయంలో ఏకాదశి వేడుకలు

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల శ్రీ గంగా పార్వతీ సమేత ఇష్టకామేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఏకాదశి వేడుకలు. స్వామివారికి లక్ష పత్రి బిల్వార్చన. మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన. సాయంత్రం సమయంలో గ్రామ వన సమారాధన నిర్వహించారు.





# ఘనంగా 72 వ జాతీయ సహకార వారోత్సవాలు

**నూజెండ్ల మేజర్ న్యూస్:** నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సొసైటీ సీఈఓ గంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ చైర్మన్ బచ్చు అంజిరెడ్డి హాజరై సహకార పతాకాన్ని ఎగరవేశారు , ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ బచ్చు అంజిరెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని అలాగే ఎరువులు సకాలంలో తక్కువ రేటుకి రైతులందరికీ అందుబాటులో తీసుకువచ్చి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు చుట్టుపక్క గ్రామ రైతులందరూ సొసైటీ లో తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం సహకార సంఘం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ గంగినేని బ్రహ్మయ్య , గ్రామపాల్గొన్నా వీర్ల వెంకటస్వామి, రవ్వవరం యూనిట్ ఇంచార్జ్. మరిడి సురేష్ మరియు టీడీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రోసూరులో ప్రజాదర్బార్



**క్రోసూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన క్రోసూరులో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను కలిసి తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను నేరుగా తీసుకుని వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జికి జవాబుదారితనంగా ఉండాలని అన్నారు. అధికారులంతా అవినీతికి పాల్పడకుండా మానవత్వంతో సత్వరమే సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఒక్క అధికారి అవినీతికి పాల్పడినా కటిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషిచేస్తున్నామని అన్నారు తక్షణ పరి ష్కారం అవసరమైన సమస్యలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆయా సమ స్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జారిన జానీ, మొగల్ జాను, కాంద్రు కాశయ్య, చందు, ఏపూరి నాగేశ్వరరావు, దుద్దుల యోహాను, అనుముల వెంకట్రామిరెడ్డి, దామరచర్ల కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, నలజాల సదాశివరావు, గుడిపాడు బాషా, వి వెంకటేశ్వర్లు, సలాం, కరీముల్లా, హస్సాను, ముస్తఫా, మస్తాన్, చందమామ, ఎంపిడిఓ రవికుమార్ తహసీల్దార్ వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం నియంత్రణకు అద్భుత ఫలితాలు

**–డాక్టర్ కొంగర శ్రీకాంత్, ఎండోక్రైనాలజిస్ట్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వైద్య రంగంలో నిర్విరామంగా జరిగే పరిశోధనలలో ఇతర వ్యాధులతోపాటు మధుమేహం నియంత్రణ, నిరోధంకు అనేక కొత్త మందులు మనదేశంలోనూ అందుబాటులోకి వస్తున్నాయని ,మరికొన్ని మందులు పరిశోధనా ఫలితాలను బట్టి త్వరలో అందుబాటులోకి వస్తాయని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సాయంత్రం "ప్రపంచ మధుమేహం నిరోధక మాసం" సందర్భంగా ఐఎంఎ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో జిఎంఎ హాల్లో "మధుమేహం నియంత్రణలో నూతన మందుల ఆవిష్కరణ– లాభనష్టాలు " అనే అంశంపై వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రసంగా న్ని కొనసాగిస్తూ మధుమేహం నియంత్రణలో ఇటీవల మార్కెట్లోకి ప్రవేశపెట్టిన జిఎల్ పి, డ్యూయల్ ,ట్రిపుల్ అనలాగ్స్ వంటి మందులు మధుమేహ బాధితులలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ.సభాధ్యక్షులు డాక్టర్ టీ. సేవకుమార్ మాట్లాడుతూ వైద్యులు మధుమేహ బాధితులకు చికిత్స చేయడంతో పాటు ,మధుమేహ నిరోధక చర్యల పట్లప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించాలని కోరారు .గుంటూరు ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులలో వ్యాధుల చికిత్సల పరంగాను ,సమాజంలో మధుమేహం నిరోధమే లక్ష్యంగా ఐఎంఏ గుంటూరు శాఖ కృషి చేస్తుందన్నారు. అటు ప్రజలు ,ఇటు వైద్యులు ఐఎంఏ గుంటూరు శాఖ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు .సమావేశము అనంతరం పలువురు వైద్యులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు డాక్టర్ శ్రీకాంత్ సమాధానాలు ఇచ్చారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యవర్గం డాక్టర్ శ్రీకాంత్ ను ప్రశంసా పత్రంతో సన్మానించింది. సమావేశంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు ,డాక్టర్ డి.వి. మాధవరావు ,డాక్టర్ జి.బాబురావు డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు ,వివిధ విభాగాల స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనం విజ్ఞానానికి సోపానం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థి స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని సమపార్జించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి పాల్ రాజు అన్నారు. శనివారం 58వ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక వైయస్సార్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి గ్రంథాలయాల అధికారి జి రమేష్ నిర్వహించారు. పాల్ రాజు మాట్లాడుతూ జీవితంలో ఎప్పుడు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనానికిలోనైతే జీవితాలు చిన్న భిన్నమవుతాయన్నారు. చిన్నారులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,, గ్రంథాలయ సిబ్బంది రజిని తదితరులున్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు - పి డి ఎస్ యు




గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేఖ రాయడం వల్ల 2024 –25 విద్యా సంవత్సరంలో 1800 మెడికల్ సీట్లు రాష్ట్రంలో పేద విద్యార్థులు కోల్పోయినటువంటి పరిస్థితి ఉందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల భూముల్ని 66 సంవత్సరాలకు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకిస్తున్నారని, విశాఖపట్నంలో గూగుల్ కంపెనీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాయితీలిచ్చి ప్రైవేట్ వ్యక్తులకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నడపడానికి డబ్బులు లేవని చెప్పడం దుర్మార్గమన్నారు.ాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17 నుంచి 21 వరకు జరుగు ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో సిపిఎం నగర కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదని మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్య కార్పొరేట్ కబంధహస్తాలలోకి చేరిపోతుందాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి,రాష్ట్ర సహాయ ఐ.రాజేష్, రాష్ట్ర నాయకులు, మానస, వినోద్, గణేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివ స్ కార్యక్రమాన్ని నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛభారత కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర సత్య దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు .తదుపరి మానవహారం. లో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ లో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు నవంబర్ మాసంలో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత చేతులు కడిగే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్. జబీన్ ఏఎంసి చైర్మ ఝాన్సీ రాణి, సర్పంచ్ బి.కుషీ భాయి, ఎంపీడీవోప శ్రీనివాసరావు, డిప్యూటీ పీడీవో కే.జే. నెహ్రూ, ఎంఈఓ కే.శ్రీనివాసరావు, ఏపీఓ మధుబాల, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, గద్దే వాసు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.






## పరిసరాల పరిశుభ్రతే.. ప్రజారోగ్యానికి భద్రత

**మున్సిపల్ కమిషనర్ ఎన్ ఆనందకుమార్.**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రజారోగ్యానికి భద్రతని వ్యక్తిగత, మన చుట్టూ ఉన్న పరిసరాలను స్వచ్ఛతగా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద కుమార్ అన్నారు శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిసరాల పరుగు శుభ్రత అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ముందుగా మున్సిపల్ మెప్మా సిబ్బందితో ఆయన ర్యాలీ నిర్వహించారు ప్రధాన వీధుల్లో ప్రకార్డులతో స్వచ్ఛతపై నినాదాలు చేయించారు. పురపాలక సంఘ కార్యాలయము నుండి గార్లపాడు బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్, బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, సామజిక పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి ఒక్కరూ తరచుగా చేతులను పరిశుభ్రం చేసుకోవడం వలన దాదాపు 80% వరకు రోగాలను, అంటు వ్యాధులను అరికట్టగలమన్నారు. ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం. విజయ సారధి , సచివాలయ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, మెప్మా లు టిఎంసి, సీవోలు , మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది అందరూ పాల్గొనియున్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**ఏపీడబ్ల్యూజే పెదకూరపాడు మండల అధ్యక్షులు మునుగోటి**

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం జరుపుతూ,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు నివేసిన స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలంటూ పెదకూరపాడు మండల ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.గత పాలకులు సొంత నిధులతో స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు తప్పితే ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకొని స్థానిక రెవెన్యూ విభాగం ద్వారా తమకు స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు సహకరించాలని తాసిల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు గోగులపాటి దాసు,భూపతి హనుమయ్య, పరగటి రాజు,పరుచూరి పూర్ణచంద్రరావు, చెన్నం శెట్టి బాజీ, వెలితోటి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి




**క్రోసూరు, మేజర్ న్యూస్:** ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, మానసిక ప్రశాంతత మరియు మేధాశక్తి పెరుగుతుందని క్రోసూరు శాఖ గ్రంథాలయాధికారి వీరాంజమ్మ తెలిపారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం క్రోసూరు శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. గ్రంథాలయం లోని పుస్తక ప్రదర్శనను నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచి, మంచి ఆలోచనలను పంచుతాయని, పుస్తకాలు తండ్రివలె ఆదేశిస్తాయని, తల్లి వలే లాలిస్తాయని, గురువు వలే బోధిస్తాయని, మిత్రుని వలె ఆదుకుంటాయని తెలిపారు. గ్రంథాలయాలు గురువులకు బోధనలో, విద్యార్థులకు మెరుగైన అభ్యసన లో తోడ్పడతాయని, పుస్తకాలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, మంచి అలవాట్లు ను పెంచుతాయని తెలిపారు. ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత రూపు రేఖల్ని మార్చే అద్భుత శక్తి కలవని పేర్కొన్నారు. ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పుస్తక పఠనం ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ నజ్మా తదితరులు పాల్గొని విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు.

# ప్రాంగణ నియామకంలో ఆర్.వి.ఆర్ జె.సి. ప్రతిభ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఇటీవల తమ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ అక్మెగ్రేడ్ నిర్వహించిన ప్రాంగణ నియామకంలో 77 మంది విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ హోదాలో వార్షికంగా 6 నుండి 8 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమించబడి, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ. 18 వేలు స్టైపెండ్ అందుకోనున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శనివారం నాడు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ కళాశాల సిబ్బంది అభినందించారు. వచ్చిన ప్రతి ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొంటూ, మారుతున్న సాంకేతికతను అలవర్చుకోవాలని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సి ఎస్ బి ఎస్ విభాగం నుండి 10 మంది, డేటా సైన్స్ విభాగం నుండి 13 మంది, ఏ ఐ %డ% ఎమ్ ఎల్ విభాగం నుండి 19 మంది, ఐ ఓ టి విభాగం నుండి 7 మంది, సి ఎస్ ఈ విభాగం నుండి 8 మంది, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ విభాగం నుండి 6 మంది, ఎలక్ట్రికల్ %డ% ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి 3 మంది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నుండి 8 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకరు, ఎమ్ సి ఏ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని, తమ కళాశాలలో విద్యనభ్యసించే కంప్యూటర్ కోర్స్ విద్యార్థులతో పాటుగా కోర్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు కూడ భారీ ప్యాకేజీలతో అవకాశాలు సాధించడం కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్, ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## పుస్తక పఠనంలో పాల్గొన్న జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థునులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థు ను లు పాల్గొన్నారు .ఈనెల లో వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోటీల్లో గెలుపొందేందుకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా పుస్తక పఠనం చేస్తున్నట్లు విద్యార్థు నులు తెలిపారు.




## ఇన్ఫోసిస్‌కు ఎంపికైన బషీర్ భాను

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థిని షేక్ .బషీర్ భానుకు ఇన్ఫోసి.స్. కంపెనీలో ఉద్యోగం లభించింది. బషీర్ భాను ఇన్ఫోసిస్ లో ఎంపికైనందుకు కళాశాల యాజమాన్యం కార్యదర్శి చందు విజయలక్ష్మి, చైర్మన్ చందు రామారావు ,ప్రిన్సిపల్ డాక్టర్. టి. రాఘవేంద్ర విష్ణు ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. సుజాత,. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థు నులు తదితరులు అభినందించారు.

## ఒక విజనరీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న చంద్రబాబు నాయుడు

- టిడ్కో ఇల్లు త్వరలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం
- నిజాలు బయటపడకుండా ఉండేందుకు హత్యా రాజకీయాలు చేస్తున్న వైసీపి
- ఫ్యాక్షనిజం రూపుమాపాలంటే ఆధ్యాత్మికం వైపు నడవాలి యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** విజనరి నాయకుడు చంద్రబాబు మీద నమ్మకంతో రాజధానికి పెట్టుబడులు వస్తున్నాయని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందుజరిగిన విలేకరుల సమావేశంలో యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ లో జరుగుతున్న సమావేశం ఒక విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు రాలేదని, ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టారన్నారు. పర్యావరణాన్ని తాకట్టు పెట్టి వైజాగ్‌లో రిషి కొండపై 500కోట్ల తో భవనం నిర్మించారన్నారు. చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని అన్నారు. దీనివలన ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో ఇళ్లు త్వరలోనే పూర్తి చేసి లబ్ధి దారులకుఅందిస్తామన్నారు. నెయ్యి కుంభకోణంలో నిజాలు బయట పడకుండా ఉండేందుకు హత్యా రాజకీయాలు చేస్తున్నరన్నారు. నియోజక వర్గంలో దైద, గుత్తికొండ బిలం,బుగ్గ మల్లేశ్వర స్వామి, బట్రుపాలెం నరసింహా స్వామి ఆలయం అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా పూర్తి చేస్తామన్నారు.త్రాగు నీటి సరఫరా కోసం పనులు, డ్రైనేజీ, సిసి రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పన కోసం పనులుచేస్తామన్నారు.పెద్దిరెడ్డి నకిలీ మద్యం తో పాటు, అటవీ భూములు కూడా ఆక్రమించారన్నారు. నేర చరిత్ర కలిగిన నేతలు ఉన్న పార్టీ వైసిపి పార్టీ అన్నారు.దేశం మొత్తం ఎన్డీఏ ప్రభుత్వంనికి ప్రజలు పట్టం కట్టారనిఆయనఅన్నారు.వైసీపీ పార్టీ త్వరలోనే కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు.ఫ్యాక్షనిజం రూపుమాపాలంటే అందరూ ఆధ్యాత్మిక వైపు నడవాలని అందుకే త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం చేయాలని అన్నారు.

## ఈపెనగండ్ల యోగేశ్వరరావుకు అరుదైన అవకాశం

**వినుకొండ (నూజెండ్ల) మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా నియామకం తెలుగుదేశం పార్టీ (టీడీపీ)లో సుదీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న పెనగండ్ల పెద్ద యోగేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, తలార్లపల్లె పంచాయతీ పరిధిలోని దాట్ల వారి పాలెం గ్రామానికి చెందిన ఆయనను వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.యోగేశ్వరరావు ఇంతకు ముందు దాట్ల వారి పాలెం గ్రామ బూత్ కన్వీనర్గా నిబద్ధతతో పని చేశారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ గారు, ఆయనకు నియోజకవర్గ స్థాయి పదవిని అప్పగించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆదేశాల మేరకు జరిగిన ఈ నియామకంతో యోగేశ్వరరావు ఇకపై వినుకొండ నియోజకవర్గంలో బీసీ వర్గాల తరపున కీలక పాత్ర పోషించనున్నారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## సామూహిక అభిషేక కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొనాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని లాకులు వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు ఈనెల 18న మాస శివరాత్రి సందర్భంగా భక్తుల సే సామూహిక అభిషేకాలు జరుగునని శ్రీ అభయాంజనేయ స్వామి సేవా సమితి తెలిపారు .సామూహిక అభిషేకమునకు ద్రవ్యములు ఎవరికి వారుగా భక్తులు వెంట తెచ్చుకుని అభిషేకంలో పాల్గొని పరమ.శివుని ఆశీస్సులు పొందాలని, శ్రీ అభయాంజనేయ స్వామి సేవా సమితి తెలియజేశారు.

## ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గంగినేని చిన్న జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు, పెదకూరపాడు మండల తెలుగు యువత క్రియాశీలక నాయకులు లింగంగుంట్ల గ్రామానికి చెందిన గంగినేని వెంకటేశ్వర్లు(చిన్న) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, మందులు పంపిణికి వీలుగా ఓపి చీటీలు,స్టేషనరీ ని సమకూర్చారు. వైద్య సేవలు పొందెందుకు వచ్చిన రోగులు, ఇన్ పేషెంట్లకు పండ్లు,రొట్టె పంపిణీ చేశారు.లింగంగుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి ని పంపిణీ చేశారు.ఆసుపత్రిలో స్టేషనరీ అందించిన గంగినేని చిన్నాకు వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ శాలువాతో సత్కరించారు. కేకును ఏర్పాటు చేసి చిన్నా చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు వడ్లమూడి చిన్న, తెలుగు యువత నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెదకూరపాడు మండల తెలుగు యువత నాయకులు గల్లా శివ, ఏటుకూరి అరవింద్, బోడపాటి నాని తదితరులు ఉన్నారు.



# 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే

వైద్యాధికారి మహమ్మద్ షాద్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరు మండలంలో ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు కుష్టి వ్యాధిని గుర్తించే కార్యక్రమం ఎల్ సి డి సి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి మహమ్మద్ షాద్ అన్నారు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన కుష్టు వ్యాధి గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించిన బ్యానర్ ను, కరపత్రములను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ షాద్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహలు గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించటానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఇందులో భాగంగా మండలంలో ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు లెప్రసీ కేసుల డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి) ద్వారా 14 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షించి సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందిస్తారని తెలిపారు అలాగే కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత ఇవ్వడం ద్వారా వ్యాధిని అరికట్టి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, నొప్పి లేని బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఉండటం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం మొదలైనవి కుష్టి వ్యాధి లక్షణాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు స్టాఫ్ నర్స్ అంజమ్మ, ఫార్మసిస్ట్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు కొట్టు దుకాణాలపై సీఎం ఆదేశాలు బేఖాతర్..!

మొదటి పేజీ తరువాయి

ఆప్కారి శాఖ అధికారులకు వారి జిల్లా కార్యాలయానికి కోర్తవేటు దూరంలో ఉన్న మద్యం దుకాణాలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పనిచేస్తున్నప్పటికీ వారు పట్టించుకోరు. ఇదేంటని ప్రశ్నించిన వారి సమాచారాన్ని, నిజాలను బయటపెట్టే ప్రయత్నం చేసిన వారిని సమాచారాన్ని, అక్రమాలపై గొంతెత్తిన వారిపై అబ్కారి శాఖ అధికారులు సంబంధిత షాపులో యజమానులకు సమాచారం ఇచ్చి దాడులు చేస్తున్నారనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. ఇదిగో దాడులు చేస్తున్నాం చూడండి... ఊరు తిరిగి వస్తున్నాం చూడండి... కేసులు నమోదు చేస్తున్నాం చూడండి.. అంటూ ప్రకటనలు గుప్పిస్తూ ఊరూరా తిరగకుండానే తిరిగినట్లుగా ఆయిల్ బిల్లులు రాసుకునే అధికారులు వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారన్న విషయాలను మరచిపోతున్నారు. గుంటూరులోని అబ్కారి శాఖ సమీపంలోని బ్రాడీపేట అరణల పేట రైలుపేట కొత్తపేట నాజ్ సెంటర్లలో ఉన్న బార్ అసోసియేషన్ నాయకులు నిర్వహిస్తున్న షాపులలోనూ, ఆ షాపులకు అంటుకుని ఉన్న పర్మిట్ రూములలోను అనుమతులతో పని లేకుండానే తెల్లవారుజామున నాలుగు గంటల నుండి రాత్రి 12 గంటలకు పైబడి షాపులు నిర్వహిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఫిర్యాదు వచ్చిన షాపుల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు.



### అన్నీ తెలిసే జరుగుతున్నాయా..?

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులకు జిల్లాలోని వైన్ షాపుల నిర్వాహకులు చేసే అక్రమాలు, బార్ షాప్‌ల నిర్వాహకుల అడ్డగోలు వ్యాపారం, గొలుసుకట్టు దుకాణదారుల అధిక రేట్లకు మద్యం విక్రయాలు అన్నీ తెలిసే జరుగుతున్నాయనే వాదన ఉంది. కేవలం మామూళ్ల కోసమే లైసెన్స్ దుకాణదారుల ఆగడాలను మరుగునపెట్టి, లైసెన్స్ దుకాణదారుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్యం అమ్మకాలకు గొలుసు కొట్టు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపైనే కేసులు బనాయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాల జోలికి వెళకుండా గొలుసు దుకాణాలను లక్ష్యం చేసుకోవాల న్నట్లు అధికారులు నిర్ణయం తీసుకోవడం బాధాకరం.

### సీఎం ఆదేశాలను పట్టించుకోని అబ్కారి శాఖ..

రెండు నెలల క్రితమే ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం దుకాణాల నుంచి గొలుసు కట్టు ( బెల్టు షాపులు ) దుకాణాలకు సరఫరాను నియంత్రించాల్సి ఉన్నా.. ఇప్పటికీ ఆ దిశగా అడుగులు వేయడంలో అధికారుల అనాసక్తి చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు గుంటూరు జిల్లాలో అమలు కావడం లేదు. మద్యం దుకాణదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు అప్పట్లోనే గొలుసు దుకాణాలకు తమకు సంబంధం లేదని స్పష్టం చేశారని చెబుతున్నప్పటికీ మద్యం అమ్మకాలకు లైసెన్స్ లు పొందిన దుకాణాదారులు గొలుసు కట్టు దుకాణాలకు మద్యం విక్రయాలు మాత్రం ఆపక పోవడం విశేషం. ఈ ప్రక్రియను నిలుపుదల చేస్తే అబ్కారి శాఖకు మామూళ్లు తగ్గుతాయనే ఆలోచనతోనే ప్రోటోకాల్ పేరు చెబుతూ ఇటువంటి షాపులను ప్రోత్సహిస్తూ పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### పట్టుకుంటే సంబంధం లేదు..

వైన్ షాప్ ల నుండి మీ ఊరికి వెళ్ళిన తర్వాత మీకు గిట్టని వారు ఎవరైనా కంప్లైంట్ చేసిన, అధికారుల నేరుగా వచ్చి పట్టుకున్న మీ ఇంటి వద్ద జరిగే ఇటువంటి సంఘటనలకు తమకు సంబంధం లేదని దానికి బాధ్యత మీదే అంటూ చేతులు దులుపుకుని మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగిస్తున్నారని గొలుసు కొట్టు నిర్వాహణదారులు పేర్కొంటున్నారు. అయితే గొలుసు దాకాణాలకు మద్యం విక్రయాలు దొంగచాటుగా చేస్తూ గల్లా నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గొలుసు కట్టు దుకాణదారులే నేరుగా అబ్కారి శాఖ అధికారులతో మాట్లాడుకుని మద్యం కొనుగోలుదారులు చేసే బ్రాండ్ లో ఉన్న రేట్లు కు సంబంధించి అదనంగా రూ.10 నుండి 50 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నట్లుగా సమాచారం.

### మద్యం గొలుసు దుకాణాలకు ఇచ్చే బాటిల్స్‌పై క్యూఆర్ కోడ్ లేబుల్ తొలగింపు..

గొలుసు కట్టు దుకాణాలకు దుకాణాల్లో మద్యం ఇచ్చే సమయంలో క్యూఆర్ కోడ్ లేబుల్ తొలగించి తమకేమి సంబంధం లేదని వైన్ షాపుల నిర్వాహకులు బుకాయిస్తు న్నట్లు తెలిసింది. దుకాణాల్లో లేబుల్ తొలగించి విక్రయాలు సాగిస్తున్న దుకాణ దారుల అడ్డగోలు తీరు వలనే గొలుసు దుకాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నట్లు గా తెలుస్తోంది. గొలుసు దుకాణాల్లో లభిస్తున్న మద్యం లేబుల్ లేకుంటే వారికి ఎక్కడి నుంచి వస్తుందో ఎక్సైజ్ అధికారులు ఆరా తీసినా కొన్ని సందర్భాల్లో నిజాలు బయట పెట్టలేరు. క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించి గొలుసుకట్టు దుకాణాలపైన కేసులు బనాయిస్తే విక్రయాలు ఆగే అవకాశం ఉటుంది.లేబుల్ తొలగించిత మాత్రాన మద్యం దుకాణదారులు సత్యహరిశ్చంద్రులైపోరనే వాస్తవాలు గొలుసు కట్టు దుకాణం దారులకు ప్రజలకు అర్థమయ్యేలా అబ్కారీ శాఖ అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాల్సి ఉంది.



## కళ్లంతో సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ కార్యకలాపాలు అయిన క్లౌడ్ టెక్నాలజీ, డిజిటల్ బ్యాంకింగ్ మరియు వర్క్ ఫ్లో విభాగాలలో సహాయ సహకారాలు కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం ను అందించడం చేస్తారని కళాశాల చైర్మన్ కళ్లం మోహనరెడ్డి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఒప్పందం ను రాష్ట్రంలో కొన్ని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలు కు మాత్రమే కుదుర్చు కున్నాయి. కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ఒప్పందం ద్వారా ప్రముఖ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల లో వేతన రూపంలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు పొందడమే కాకుండా ఇంజనీరింగ్ విద్యా భ్యాసం పూర్తి చేసిన తదుపరి ఉద్యోగాలు కూడా పొందుతారని కళాశాల డీన్- ఉపాధికల్పన విభాగం అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు తెలిపారు. ఈ ఒప్పంద పత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ కొండపల్లి చేతులు మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎం.ఎస్.ఎం.ఈ విభాగం సమన్వయ కర్త డాక్టర్ సతీష్, ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తమ సంతోషంను వ్యక్తం చేశారు.

## పరిశుభ్రతతో వ్యాధుల నుంచి రక్షణ

మొదటి పేజీ తరువాయి

పరిశుభ్రతపై అవగాహన కోసం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పాడి వ్యర్థాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశుభ్రమైన నగరాలు, గ్రామాలు సాధన దిశగా ప్రభుత్వం 2025 జనవరి నుంచి ప్రతినెల మూడవ శనివారం ఒక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోతే సంబంధిత ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలని, అవసరమైతే జిల్లా అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. విజిబుల్ క్లీన్ గా తీర్చిదిద్దేందుకు జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతుందన్నారు. గుంటూరు రూరల్ మండలంలో లాల్ పురం ను విజిబుల్ క్లీన్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులతో కలెక్టర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డి ఆర్ డి ఎ పీడీ విజయలక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కర్నాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తోట లక్ష్మి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సుభాని, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గిరిజనుల విద్య, ఆరోగ్య, ఉపాధి, సమగ్ర అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి

గౌరవ దినోత్సవం వేడుకలను నిర్వహిస్తుందన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి 15 వరకు ఈ వేడుకలను నిర్వహించారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2049 విజన్ యాక్షన్ ప్లాన్ లో ఆనంద, ఆరోగ్య , సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా గిరిజనులకు సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గిరిధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సృజన, గిరిజన సంక్షేమ సంఘ నాయకులు చంద్ర నాయక్, సంజయ్ కందనాటి, బాపట్ల ఏసుబాబు, కొండగుంట కోటయ్య, రమావత్ కృష్ణా నాయక్, పసుపులేటి వరప్రసాద్, హేమలత, ఏవి పద్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



పెంచిన క్రీడా రిజర్వేషన్లను విద్యార్థుల ంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 69వ అంతర్ జిల్లాస్థాయి బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్ క్రీడా సంబరాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. కాసేపు కబడ్డీ ఆడి అందరినీ అలరించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. తాను కూడా చిన్నప్పుడు కబడ్డీ క్రీడాకారుడిని అని, అప్పట్లో జోన్ వరకు ఆడినట్లు తెలిపారు. బంగారు పతకం సాధించిన గద్దె హరీష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పీ.ఈటీలను నియమించకపోవడమే కాకుండా ఆదుదాం ఆంధ్రా నిధులు దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. విద్యార్థులంతా ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, బంగారు పతకాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రీడా సంఘాలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశ్రమలకు ఏపీ స్వర్గధామం

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామంగా మారిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే శనివారం ఓ పత్రికా ప్రకటనలో ఈ మేరకు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక అగ్రామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఐఐ సమ్మిట్ వేదికగా మారిందని చెప్పారు. రెండు రోజుల్లో పలు ప్రముఖ అంతర్జాతీయ%-%జాతీయ సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందాలను కుర్చుకుని రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అందించేందుకు చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటి వరకు ?5,22,471 కోట్ల పెట్టుబడులతో జరిగిన ఒప్పందాల ద్వారా 2,67,239 ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని వెల్లడించారు. విండ్%-%సోలార్ హైబ్రిడ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, బయోఫ్యూయల్స్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, అగ్రివోల్టాయిక్స్, పునరుత్పాదక ఇంధన తయారీ వంటి ఆధునిక రంగాల వైపు ప్రపంచ దిగ్గజ సంస్థల ఆసక్తి రాష్ట్ర సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలనే తరిమికొట్టారని, దీంతో యువత భవిత అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. ఐదేళ్లపాటు ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి తీసుకురాలేకపోయిన జగన్ .. క్రెడిట్ చోరీ అని చౌకబారు విమర్శలు చేయడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## షుగర్ వ్యాధిపై సర్వే




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** షుగర్ వ్యాధిపై శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు సర్వే చేశారు. శనివారం మండలంలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో షుగర్ వ్యాధి మరియు హైపర్ టెన్షన్ లకు సంబంధించిన సర్వే నిర్వహించారు.కార్యక్రమాల అమలు తీరు ను పర్యవేక్షించడానికి నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి దివ్య తేజోమూర్తి పరిశీలించారు.వారు విద్యార్థినీ విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పౌరులు అయినటువంటి విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని అందుకే దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో జాతీయ విద్యార్థి సేవా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శ్రీ కాకతీయ విద్యాసంస్థల జాతీయ సేవా విభాగం విద్యార్థులను శ్రీ కాకతీయ విద్యాసంస్థలు సెక్రటరీ %c% కరస్పాండెంట్ దీవి లలిత బాబు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ అశోక్ బాబు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ షేక్ కరీం మరియు ఎం. వందనం బాబు లు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు.

# లెనిన్ నగర్ లో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమం

## - శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం, పిల్లుట్ల రోడ్డు, లెనిన్ నగర్ లోని స్తూపం వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లెనిన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పరిసరాలను మునిసిపల్ కార్మికులతో కలిసి శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రాష్ట్రాన్ని గ్రీన్ గా పరిశుభ్రంగా ఉంచాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పరిసరాలు శుభ్రంగా ఉండటం అవసరం. ప్రభుత్వంతోపాటు ప్రజల సహకారం ఉండాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం, మనకు తెలియక కొన్ని చెట్లు నరికి వేస్తాం, మనకు తెలియక కొన్ని ధ్వంసం చేస్తుంటాం, మనం పీల్చే ప్రాణవాయువు చెట్ల ద్వారానే వస్తుందనీ మనం గుర్తించాం. అదేవిధంగా డ్రైనేజీ క్లీన్ చేసుకో%శీ%, అక్కడక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి మొలసి వాటిని క్లీన్ చేయకపోతే, వీటివల్ల దోమల బెడద పెరుగుతుంది. దోమల వల్ల మలేరియా, డెంగీ వస్తుంది. పరిశుభ్రంగా ఉంచుకోకపోతే సమస్యలు ఎలా వస్తాయో ఇదొక ఉదాహరణ అన్నారు. ప్రభుత్వం ఒకటే చేయటం కాకుండా.. ప్రజలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయటం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు, అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసి ఈ కార్యక్రమంనూ విజయవంతం చేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవట%శీ% మన చేతుల్లోనే ఉందని నిరూపించుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, మన చేతుల్లోనే ఉందని ఈ కార్యక్రమం సక్సెస్ చేయవలసిన అవసరం ఉంది. ఈ లెనిన్ నగర్ ప్రాంతం 2014 - 2019 ప్రాంతంలో చూస్తే.. దారి అంతా రాళ్లు నడవడానికి వీలులేని ప్రదేశంగా ఉన్న టైం లో మన ప్రభుత్వం నుండీ నిధులు తెచ్చి, సిమెంటు రోడ్లు వేయించా%శీ%, డ్రింకింగ్ వాటర్ తెచ్చాం, డ్రైనేజీ కట్టాం, ఇల్లు ఇచ్చాం, కరెంట్ పోల్స్ వేయించాం, గత 19 24 మధ్య పిడుగురాళ్ల ఎక్కడా అభివృద్ధి అనేది జరగలా మీ అందరి ఆశీస్సులతోటే మన ప్రభుత్వం వచ్చి మళ్లీ పిడుగురాళ్ల అభివృద్ధి జరుగుతుంది. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మనం నిలబెట్టుకుంటూ అభివృద్ధిలో మనం ఎప్పుడూ ముందుకు వెళుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పత్రికా విలేకరులు, ప్రజలకు పేరుపేరునా నా ధన్యవాదాలన్నారు. ఆనంతరం ప్రతీ ఒక్కరు తాము నివాసం వుండే పరిసరాలను పరిశుభ్రం చేయటం కోసం నెలలో ఒకరోజు కేటాయించి పరిసరాలను శుభ్రం పరుచుకుని అనారోగ్య సమస్యల బారిన పడకుండా చూసుకోవాలని శాసనసభ్యులు యరపతినేని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " ప్రతిజ్ఞ చేయించటం జరిగింది.

# తెలుగుజాతి ఆత్మగౌరవం నిలబెట్టిన మహనీయులు ఎన్టీఆర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు దక్కుతుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని చిన్నరావురు రావి చెట్టు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఆయన తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు తెనాలిలో ఏడాదిపాటు నిర్వహించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి సులోచన, రాఘవరావు, రవీంద్రనాథ్, వెంకటేశ్వరరావు, చిన్ని, సుజాత, పద్మ, జ్యోతి.

## పుస్తక పఠనం ద్వారా లక్ష్యాలు సాధించవచ్చు




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పుస్తక పఠనం ద్వారా అనుకున్నా లక్ష్యాలు సాధించవచ్చునని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ తెలిపారు. శనివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన పెదకూరపాడు గ్రంథాలయ అధికారి మహమ్మద్ ఆలీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## బండారు శ్రీనివాసరావును పరామర్శించిన పిన్నెల్లి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం 24వ వార్డు నివాసి బండారు చెన్నయ్య కుమారుడు బండారు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మెరుగైన వైద్య సేవల కోసం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయపడ్డ నాయకుడికి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయాల వలన చిన్నారులకు మేధోసంపత్తి వృద్ధి

### - ఎంపీడీవో దీప్తి



**తెనాలి, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన, ర్యాలీ నిర్వహించినట్లు కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత తెలిపారు. శనివారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెనాలి మండల అభివృద్ధి అధికారిణి అత్తోట దీప్తి మాట్లాడుతూ గ్రంథాలయాలలోని మంచి పుస్తకాలు చదివే అలవాటు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఎంతో ఉన్నతంగా ఎదిగేందుకు దోహద పడుతుందని చిన్నచిన్న కథల పుస్తకాలు మొదలు మహనీయుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా విజ్ఞానవంతులు కాగలరని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో విద్యార్థులతో కలిసి వివిధ రకాల పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ వారోత్సవాల ద్వారా గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకుని మహిళా బాలల గ్రంథాలయాన్ని సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సిహెచ్ శ్రీదేవి, మెప్మా సి ఎం ఎం విజయలక్ష్మి,, హరికిషన్, చిత్రలేఖన ఉపాధ్యాయులు అలపర్తి వెంకటేశ్వరావు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - ఎంపీడీవో సాయి లీల



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని పెదకూరపాడు ఎంపీడీవో సాయి లీల అన్నారు. మండలంలోని తాళ్లూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పరిశుభ్రతపై చేయవలసిన పనులు గురించి వివరించారు. మానవహారం నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు.

# కార్తీక మాసం వనభోజనాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం ఆకురాజు పల్లి లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీక ఏకాదశి సందర్భంగా వంకాయల లక్ష్మీనారాయణ వీధిలోని ఆర్య వైశ్యులు వనభోజనా కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో శివలింగాకారంతో రంగవల్లికలేసి దీపాల అలంకరణ నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి కార్తీక భోజనం నిర్వహించారు. ముందుగా ప్రసన్నాంజనేయ స్వామి వారికి రామలింగేశ్వర స్వామి వారికి శ్రీరామచంద్రమూర్తికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ దంపతులు, కొత్త గజపతిరావు, కొత్త శంకర్రావు, గోపవరపు కృష్ణమూర్తి, చిట్టిప్రోలు శ్రీనివాసరావు దంపతులు కొత్త శంకర్రావు దంపతులు, కొత్త శ్రీనివాసరావు దంపతులు, ఆరేటి బాబురావు దంపతులు లఘువరపు గురువులు కుమారుడు తదితర ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## మాచవరంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర పై ర్యాలీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అంగనవాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కార్యదర్శి కోటేశ్వరరావు సూచించారు అలాగే విద్యార్థులు భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై ప్రతిజ్ఞ నిర్వహించారు.

## నేడు తిరుపతమ్మ అమ్మవారికి లక్ష గాజుల పూజ



అమ్మవారి మాలధారణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సైదులు స్వామి

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం నాలుగో ఆదివారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు లోని శ్రీ తిరుపతమ్మ వారికి లక్ష గాజుల పూజ జరుగుతుందని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు స్వామి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే అమ్మవారికి లక్ష గాజుల పూజ ప్రారంభం అవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి లక్ష గాజుల పూజ లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.అధేవిదంగా కార్తీక మాసం లో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటే తాము అనుకున్న కార్యములు నేరవేరతాయని సైదులు స్వామి తెలిపారు.ఆలయ ప్రధాన పూజారులు మర్రిబోయిన సూరిబాబు,మర్రిబోయిన వెంకట ప్రసాద్ స్వాములు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారని సైదులు స్వామి తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి లక్షా గాజుల పూజ లో పాల్గోని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మన్యం వీరుడు గిరిజన నాయకుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లచెరువు మూడు బొమ్మల సెంటర్ వద్ద బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్టీ మోర్చా నాయకులు కొర్ర శ్రీనివాస్ దార అంబేద్కర్, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్ మాధవరావు, కారంశెట్టి రమేష్, తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ పద్మనాభరావు వీరమణింద్ర కంచర్ల రాజేష్ గాలేటి బాబు అప్పిశెట్టి రంగారావు కామేపల్లి వెంకటేశ్వర్లు సూర్యనారాయణ రాజు కృష్ణారావు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..

## "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో" అంటున్న జేసి అశుతోష్ శ్రీవాత్సవ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే మాదిరిగా ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకుని భావి భారత పౌరుల్లాగా ఎదగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పిల్లలకు వివరించడం జరిగినది. 58వ గ్రంథాలయ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో "పుస్తక ప్రదర్శన కార్యక్రమం "నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసి అశుతోష్ శ్రీవాత్సవ హాజరై ప్రారంభించారు. జేసి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకొని విజ్ఞానవంతులుగా మారాలన్నారు. సమాజంలో పుస్తకం విలువ ప్రత్యేకమైనదని ఇలాంటి పుస్తకం నిలయమే గ్రంథాలయం అని గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ఎందరో గొప్పవారయ్యారని దేశ సంస్కృతికి ఉన్నతకి గ్రంథాలయాలు పట్టుకొమ్మలని విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయాలు అంటే తనకు ఎంతో ఇష్టమని విద్యార్థులకు ఏ అవసరమైన తప్పకుండా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రంథాల సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి చేపట్టిన వినూత్న సేవలు గురించి వివరించారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర, వేసవి విజ్ఞాన శిబిరాలు, చదవడం- మాకిష్టం, పఠనాసక్తి- సభ్యత్వ నమోదు పెంచుట, గ్రంథాలయాలు -కంప్యూటరీకరణ పుస్తకాలు కొనుగోలు, దాతల సహాయకారంతో గ్రంథాలయాల అభివృద్ధి గురించి వివరించారు. జూనియర్స్ విభాగాల వారికి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనే అంశంపై సీనియర్స్ విభాగంలో వారికి, గ్రంథాలయ ఉద్యమకారులు గ్రంథాల ఏర్పాటు అనే అంశంపై డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహణలో వ్యాస రాసన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలకు సుమారుగా 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల రూన్సీ లక్ష్మి, విశ్రాంతి ఉద్యోగి ఎం.ఎస్ సుభాని, గ్రంథాలయ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలు సహకరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు కోరారు. శనివారం నిర్వహించిన స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జేఎంజే మహిళా కళాశాల విద్యార్థులకు పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక పరిశుభ్రతలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. స్వచ్ఛంద్ర స్వచ్ఛ తెనాలిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మొవ్వ ఏసు బాబు, అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతో జీవనోపాధి

## దంత వైద్యులు శివరామకృష్ణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతోపాటు సాంకేతిక విద్యను నేర్చుకుంటే జీవితంలో స్థిరపడే అవకాశం ఉంటుందని పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యులు శివరామ కృష్ణ అన్నారు. శనివారం టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ,హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు శివరామకృష్ణ, తేజస్విని లు పాల్గొన్నారు. డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ భవిష్యత్ పట్ల భరోసాను కల్పించేదే విద్య అని అలాంటి విద్యను త్రికరణ శుద్ధిగా అభ్యసించి స్థిరపడాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిలో ముఖ్యమైనది విద్యా హక్కు ముఖ్యమైనదని అని అన్నారు. ఈ కార్యక్రమానికిటీచర్ మస్తాన్ ఐటిఐటి కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షత వహించారు. ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందము దయాసాగర్ శ్రావణి హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారణకై మేమెంతో మాకు అంత నినాదంతో యునైటెడ్ బిసి ఫ్రంట్ ఏర్పాటు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత లేని ప్రతి కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం మరియు బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వేదిక ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించి, బీసీకులాల ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ స్థితిగతులను తెలుసుకొని బీసీల హక్కుల కోసం మరియు రాజకీయ ప్రాధాన్యత కోసం బీసీ వేదికను "యునైటెడ్ బీసీ ఫ్రంట్" గా ఏర్పడటం జరిగింది అని యునైటెడ్ బిసి ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పావులూరు హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశానికి బీసీ ఐక్యవేదిక నాయకులు ఇంటూరి బాబ్జి నంద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని కులాలను అసెంబ్లీ మరియు పార్లమెంట్ లోకి తీసుకొని పోవటానికి ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని అనేక బీసీ కులాలకు రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా చట్టసభలో వారి సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధనకై పనిచేసేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. బీసీ వేదిక నాయకులు అందరూ కలిసి యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగిడి సాంబశివరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా గొల్లపల్లి లలిత్ ప్రజాపతి, ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ బిసి ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో 10 లక్షల సభ్యత్వాలు నమోదు చేసుకొని రాష్ట్ర రాజధానిలో లక్ష మందితో బీసీ గర్జన ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం అందించడమే యునైటెడ్ బీసీ ఫ్రంట్ లక్ష్యమని ముఖ్యంగా బీసీల ప్రధాన సమస్యలైన జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, బీసీలకు బీసీ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం, ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని కులాలకు రాజ్య రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారికి రాజ్యాధికారం అందించడం, మేమెంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు రాజ్యాధికారం అందించడమే అంతిమ లక్ష్యంగా అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు నాగిడి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని, రాష్ట్రంలోని పార్టీలు బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని ఇకనుండి ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో యునైటెడ్ బీసీ ఫ్రంట్ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనే బీసీల రిజర్వేషన్స్ సరిగా జరగలేదని దళితులకు జనాభా ప్రాతిపదికిన విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయాలలో రిజర్వేషన్స్ కల్పిస్తే బీసీలకు మాత్రమే క్రిమిలేయర్ పెట్టటం మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించకపోవటం వలననే బీసీలకు కల్పించిన రిజర్వేషన్స్ ఉపయోగపడటం లేదని బీసీలకు రాజ్యాధికారం దక్కితేనే వారి హక్కులు సాధించుకోగలుగుతారని అన్నారు. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టాలని బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించి భారత రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో పెడితేనే బీసీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామకృష్ణ, మణికంఠ రాంప్రసాద్, వివిధ బీసీకుల సంఘాల నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణతో ఆదాయం, ఆరోగ్యం, ఆహ్లాదం

## శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో పి రత్నం






**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** వ్యర్థాలను సరిగ్గా నిర్వహించడం ద్వారా ఆదాయం, ఆరోగ్యం, ఆహ్లాదం లభిస్తుందని ఎంపీడీవో పి రత్నం అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఐటిసి, అసిస్ట్ సంతల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దనే చెత్తను తడి, పొడిగా వేరు చేసి నిర్వహణ కేంద్రానికి తరలిస్తే అక్కడ సరైన పద్ధతిలో నిర్వహించి తడి చెత్త నుంచి ఆదాయాన్ని, పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని, గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అన్నారు. వ్యర్థాలను కుళ్ళబెట్టి సేంద్రియ ఎరువును ఉత్పత్తి చేయవచ్చని ఆయన వివరించారు. అసిస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఘన ద్రవ వ్యర్థాలు నిర్వహణపై అవగాహన కల్పించారు.గ్రామాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి పొడి చెత్తలుగా వేరు చేసి హరితరాయబారులకి అందించాలన్నారు. ద్రవ వ్యర్థాలను కూడా సోక్ పిట్లు ద్వారా కమ్యూనిటీ పిట్స్ ద్వారా వాటి యొక్క నిర్వహణ కూడా చేసి గ్రామాలలో రహదారులపై ఖాళీ ప్రదేశాలలో పారకుండా మురుగునీటి కాల్వ లోనే ఏ అడ్డంకులు లేకుండా లేకుండా ప్రవహించేలాగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు.అసిస్ట్ ట్రైనర్ సిహెచ్ బొల్లయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం అందించిన స్వచ్ఛ రథాలను ఉపయోగించుకొని గ్రామాలలో పొడి చెత్త లేకుండా, బహిరంగ ప్రదేశాల్లో పడ వేయకుండా పరిశుద్ధ గ్రామాలుగా ఉండాలని తెలియజేశారు. వ్యర్థాల సేకరణలో జాగ్రత్తలు తెలియజేసి,ఐఇసి మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మణి రాజు , ఎంపీడీవో కార్యాలయ ఏవో ఎం శ్రీనివాసరావు, కే హీరో లాల్, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచులు, పొదుపు సంఘాల సభ్యులు, సీఆర్పీలు, సి ఓ అనిల్ కుమార్, ఏసోబు,పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పాముకాటుతో మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన షేక్ కోదన్ బి (45) మృతి చెందిందిన ఘటన శనివారం ఉదయం జరిగింది. తమ పొలంలో ఆమెతోపాటు ఐదుగురు కూలీలతో కలిపి ప్రత్తి తీస్తున్న క్రమంలో త్రాసు పాము కాటేసినట్లు ఆమె గమనించింది. వెంటనే తమతో పాటు ఉన్న తన బంధువులు పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ సాధ్యం కాదని సత్తెనపల్లి సిఫార్సు చేశారు. వారు అక్కడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయినప్పటికే ప్రాణం పోయిందని డాక్టర్ నిర్ధారించారు.ఈ సంఘటనతో ఆ గ్రామమంతా భయాందోళనలతో దిగ్భ్రాంతి చెందారు. అంద రితో కలిసిమెలిసి మాట్లాడే ఆమె కళ్ళముందే మరణించడం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్రకాష్



**పెదకాకాని మేజర్ న్యూస్:** జిల్లా స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల ప్రకాష్ బాబు అన్నారు. శనివారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి, పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదియాల మల్లికార్జున్ రెడ్డి సూచనలతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నేతృత్వంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాలను కలుపుకొని, పెద్దలు సూచనల మేరకు పనిచేస్తానని తెలిపారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు అన్నారు. వచ్చే 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకునా సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

### ఏపీ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు పాలేపల్లి మహేష్




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ద రిజర్వేషన్లు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు పాలేపల్లి మహేష్ అన్నారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బీసీ జనగణన- వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు. అందులో భాగంగా హైకోర్టు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్ - పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నారు. ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా,సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికిని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, యువజన ప్రధాన కార్యదర్శి ధనుంజయ రావు, మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మి,దానాగౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మాచర్లలో స్వచ్ఛతకు పోలీసులే అగ్రగామి



**మాచర్ల మేజర్ న్యూస్ :** స్వచ్ఛత అంటే ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని అర్బన్ సీఐ టి.వెంకట రమణ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం లో భాగంగా మాచర్ల పోలీస్ స్టేషన్ పరిసరాలు, పార్కింగ్ స్థలాల్లో పోలీసులు స్వయంగా శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణం స్వచ్ఛంగా ఉండేందుకు పోలీసు శాఖ ముందుండి ఆదర్శంగా నిలుస్తోందని సీఐ వెంకటరమణ అన్నారు. పర్యావరణ హితం, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ శుభ్రత పట్ల బాధ్యత వహించాలని ఆయన సూచించారు.

## వినుకొండ పట్టణంలోని గిరిజన పాఠశాలలో మైక్ సెట్ ను బహూకరించిన నాగార్జున



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో గిరిజన బాలుర పాఠశాల నందు నాగార్జున, మైక్ సెట్ స్కూలుకి అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సలాం ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పివి. సురేష్ బాబు, గోళ్ల కరిముల్లా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే ఒక ఆశయంతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దూళ్ల నాగార్జున ని అభినందించడం జరిగింది పాఠశాల అభివృద్ధి శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సహాయ సహకారాలతో చేస్తామని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని తెలియజేశారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులని కోరారు.

## కేఎల్ యూ లో పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి వడ్డేశ్వరం లోని కెఎల్ యూనివర్సిటీ లోని పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో, పలు సంస్థల్లో పలు హోదాల్లో ఉన్నటువంటి వారికి, వారు సాధించిన విజయాలకు గుర్తుగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్య తెలిపారు. ప్రతి సంవత్సరం అలుమ్ని అవార్డ్స్ ఇదే విధంగా నిర్వహించి తమ పూర్వ విద్యార్థులను సత్కరించుకుంటామని ఆమె తెలిపారు. తమ విద్యార్థులు ఇంత ఎత్తుకు ఎదగటం తమకి గర్వకారణమన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పలు ఎంఎన్ సి కంపెనీలలో వివిధ హోదాల్లో దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను చూస్తుంటే తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఇలాగే తమ పూర్వ విద్యార్థులు మరింత ఎత్తుకి ఎదిగి, మరిన్ని హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్య ను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. పలు విధాలుగా పూర్వ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్యను అభినందించారు. పూర్వ విద్యార్థుల పురస్కారాల ప్రదానోత్సవం అనంతరం మాట్లాడుతూ తమని కెఎల్ యు ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. అదే విధంగా యూనివర్సిటీ కి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎఐ టెక్నాలజీ , రోబోటిక్స్, డేటా సైన్స్ , మిషన్ లెర్నింగ్ వంటి కోర్సుల్లో ఎలా ప్రావీణ్యం సాధించాలనే విషయాలతో పాటు అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులను తమకి టెక్నాలజీ రంగంలో ఉన్న వివిధ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక దిగుబడును ఇచ్చే విత్తనాలను సాగు చేయాలి

### ఎన్జీరంగా వ్యవసాయ విస్తరణ సంచాలకులు శివన్నారాయణ

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** రైతులు తెగుళ్ల ను తట్టుకొని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను ఇచ్చే విత్తనాలనే సాగు చేసుకోవాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఇ శివన్నారాయణ అన్నారు. శనివారం ఆయన పల్నాడు ఏరువాక కేంద్రం పరిధిలో ఉన్న యడ్లపాడు,ముప్పాళ్ళ మండలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పలు పంటల్లో ఉన్న తెగులు లక్షణాలను ,తట్టుకునే విత్తనాలను గురించి వివరించారు. పల్నాడు జిల్లాలో 125 నుండి 130 రోజుల కాలపరిమితి కలిగిన వంటలకు పురుగులు, తెగులును తట్టుకునే సన్న రకాలుగా ఎంఎల్ఆర్ 3468, ఎంటి యు 14 26 రకాలను సాగు చేయాలని సూచించారు. కృషి అనుభవ పథకములో భాగంగా చాగంటి వారి పాలెం, నార్నే పాడు గ్రామాల్లో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం నగేష్ , ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి వి సత్య గోపాల్, ముప్పాళ్ళ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మంగళగిరి వైపు మరో అడుగు

### మార్కెట్ యార్డ్ లో ఏ టి బి మిషన్లను ప్రారంభించిన అధికారులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత మంగళగిరి లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, మంగళగిరి పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతు బజార్ వద్ద ఏటిబి ( ఎనీ టైం బ్యాగ్ మిషన్) మిషన్లను శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అలీంభాషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నల్లగొండ పరమేశ్వరావు, బైరబోయిన పద్మావతి, బైరబోయిన శ్రీనివాసరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు, పట్టణాన్ని శుభ్రంగా%-%హరితంగా మార్చేందుకు ఈ ఏటిబి మిషన్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణహిత బ్యాగులను వాడాలని సూచించారు.ప్లాస్టిక్ క్యారిబ్యాగులు నేలలో కలిసి పోవడానికి వందేళ్లకు పైగానే సమయం పడుతుందని, వాటి ప్రభావం నేల సారాన్ని తగ్గించడం నుంచి జంతువుల ప్రాణాలను హరిస్తున్న దాకా ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ స్థానంలో, పర్యావరణ రహిత, క్లాత్ బ్యాగులు వాడాలని,వంటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను తప్పనిసరిగా ఉపయోగించాలని వారు సూచించారు. ఏటీబీ మిషన్లలో పది రూపాయల కాయిన్ వేస్తే బ్యాగు వస్తుందని వారు తెలిపారు.శుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## పోక్సో కేసులో నిందితులు అరెస్ట్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్న యువకుడితో పాటు అతనికి సహకరించిన తల్లి, అమ్మమ్మను అరెస్ట్ చేసినట్లు సౌత్ జోన్ డీఎస్పీ జి భానోదయ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెంగళయపాలెం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ కు వెళ్లి రాలేదని ఫిర్యాదు అందినట్లు చెప్పారు. బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు ఇద్దరు వ్యక్తులు బాలికను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లినట్లు గుర్తించారు. నెల్లూరు జిల్లాకు చెందిన బన్నీ అనే యువకుడు బాలికను తీసుకువెళ్లినట్లు గుర్తించారు. కేసులో నిందితుడిని, అతనికి సహకరించిన తల్లి, అమ్మమ్మను అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి చెప్పారు. నిందితుడికి సహకరించిన అతని స్నేహితుడు పరారీలో ఉన్నాడని చెప్పారు. పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం మిస్సింగ్ కేసును త్వరి తగతిన చేదించిన సీఐ కే వంశీధర్, పోలీసు సిబ్బందిని డి.ఎస్.పి జి భానోదయ అభినందించారు.

## పిల్లల పార్కు ఆహ్లాదకరంగా ఉండాలి

### చిన్నారుల పార్కును ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చిన్నారులు ఆడుకునే పార్కు ఆహ్లాదకరంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం గుంటూరు రోడ్డు లో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి నందు ప్రత్యేక పూజలలోపాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణమునందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి చిల్డ్రన్స్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు దరువవూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, స్థానికులు తదితరులున్నారు.

## పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార ముఠాపై దాడి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న వ్యభిచార ముఠా రాకెట్ను పెదకాకాని పోలీసులు చక్కంగా శనివారం దాడి నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు పెదకాకాని సిఐ నారాయణస్వామి తెలిపిన వివరాల ప్రకారం నంబూరు గ్రామానికి చెందిన విజయభాస్కర్ నగర్ లో నివాసముంటున్న మేడ సంపత్ అమ్మ అనే మహిళ వ్యభిచార గృహాన్ని నడుపుతూ వ్యభిచారంలో పాల్గొనే మహిళలకు ఆశ్రయం కల్పిస్తూ విటులను రప్పించి వ్యభిచారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు ఈ దాడిలో వ్యభిచార నిర్వాహక గృహ ప్రధాన నిందితురాలు సంపతమ్మతో పాటు షేక్ ఫాతిమా భవాని అనే ఇద్దరు మహిళలను బొర్రా వెంకట శివ నాగ మల్లికార్జునరావు, షంషేర్ వలీ అను పురుషులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2000 రూపాయల నగదు కామసూత్ర కండోమ్ పాకెట్లు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు ప్రధాన నిందితురాలు మేడ సంపతమ్మపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బంగారం తీసుకుని ఇవ్వలేదంటూ ఫిర్యాదు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** బంగారం తీసుకుని తిరిగి ఇవ్వలేదంటూ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో పలువురు బంగారం వ్యాపారస్తులు శనివారం ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి నగర పరిధిలో షరాఫ్ బజారులోని డి. సతీష్ అనే వ్యాపారి తీగల మిషన్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పలువురు బంగారు వ్యాపారస్తుల వద్ద సుద్దరూపంలో బంగారం తీసుకుని వాటిని తీగలుగా మార్చి ఇస్తూ ఉంటాడు.ఈ క్రమంలో మంగళగిరి పట్టణానికి చెందిన జి. చంద్రశేఖర్ 200 గ్రాములు,వీరాస్వామి 35 గ్రాములు,వాసు 150 గ్రాములు, పూర్ణ 65 గ్రాములు సుద్దరూపంలో తీగలుగా మార్చి ఇవ్వమని కొన్ని రోజుల క్రితం సతీష్ కు ఇచ్చారు. తిరిగి అడుగుతున్న క్రమంలో జాగుచేస్తుండడంతో వ్యాపారస్తులు ఆరా తీయగా కొన్ని రోజుల క్రితం ఉన్న ఇల్లు మారి వేరే ఇంటికి అద్దెకు వెళ్లినట్లు తెలుసుకున్నారు. తాము ఇచ్చిన బంగారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తుండడంతో అనుమానం వచ్చి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వీరే కాక పలువురు వ్యాపారస్తులు కూడా కొంత బంగారం ఇచ్చారని సమాచారం. అయితే సతీష్ మాత్రం తనకు మోసం చేసే ఉద్దేశ్యం లేదని, వీరు బంగారం సుద్ద ఇచ్చి పదిరోజులు కూడా అవడం లేదని,ఎవరి బంగారం వాళ్లకి ఇచ్చేస్తానని,పలువురికి బంగారం తిరిగి ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## వివిధ ప్రాంతాలలో జరిగిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీలు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టే హైజెనిక్ థీమ్ మేరకు విస్తృతంగా అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నగరంలో వార్డ్ ల వారీగా జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రత, గృహ పరిశుభ్రత, చెత్త వేరు చేయడం, దోమల నియంత్రణ, నీటి నిల్వల పరిశుభ్రత, కాలనీల పరిసరాల శుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు జరిగాయన్నారు. అన్ని వార్డుల్లో కార్పొరేటర్లు, కాలనీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి సభలు ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్తను వేరు చేయడం, ఇంటి, బాత్రూం, కిచెన్ పరిశుభ్రత, దోమల నివారణ చర్యల పై ప్రజలకు సూచనలు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రచార ర్యాలీలు నిర్వహించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక తరగతులు, చేతులు కడుక్కోవడం పై ప్రదర్శనలు నిర్వహించారన్నారు. పరిశు భ్రత ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అని, 'స్టే హైజెనిక్' అలవాట్లు నగర ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, నగరాన్నిపరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




## శివాలయంలో శివనామ అర్ధ ఏకాహం





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శివభక్త బృందం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 28వ శివనామ అర్ధ ఏకాహం భజనలు ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శ్రీమతి అనిత దంపతులు స్వామివారి అఖండ దీపం వెలిగించి శివనామ అర్ధ ఏకాహం భజనలు ప్రారంభించారు. అనంతరం మన్నెం దంపతులు మాట్లాడారు. గత 28 సంవత్సరాల నుంచి ఆలయంలో శివ భక్త బృందం ప్రతి ఏడాది కార్తీక బహుళ ఏకాదశి పర్వదినాన శివనామ అర్ధ ఏకాహం భజనలు నిర్వహిస్తున్నారన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మరుచటి రోజు ఉదయం 6 గంటల వరకు 12 గంటల పాటు శివనామ ఏకాహం భజనలు జరుగుతాయన్నారు. 16వ తేదీన భజనలు చేసిన భక్త బృందాలను సత్కరించడంతోపాటు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, శివ భక్త బృందం ప్రతినిధులు వంకం నాగమయ్య, తాడేపల్లి శివప్రసాద్, గోపాలకృష్ణ, కొల్లి గోవిందు, మాదాను శివమ్మ, గోలి యుగంధర్, మారం శివ మల్లేశ్వరరావు, మున్నంగి రామిరెడ్డి, గోవాడ రవి, గుండా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.50లక్షలతో యర్రబాలెం పారిశ్రామిక వాడకు విద్యుత్ వెలుగులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడ వీధులు రాత్రి వేళల్లో కాంతులీనుతున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) సహకారంతో సుమారు రూ.3.50లక్షలతో పారిశ్రామిక వాడలోని ఆయా వీధుల్లో విద్యుత్ తీగెలతో పాటు 40 విద్యుత్ లైట్లు అమర్చారు. దీంతో పారిశ్రామిక వాడ వీధులు విద్యుత్ కాంతులీనుతున్నాయి. అంతక ముందు రాత్రి వేళల్లో కొందరు యువకులు పారిశ్రామికవాడలోని రహదారులపై బహిరంగంగా మద్యం సేవించడంతో పాటు మత్తులో తరచూ వీధిలైట్లు పగులగొట్టేవారు. దీంతో పారిశ్రామిక వాడలోని రహదారులు చీకటిమయంగా ఉండేవి. ఈ చీకటిలోనే కొందరు యువకులు రహదారులపై కూర్చొని మద్యం సేవించడం ఆనవాయితీగా మారింది. అదేమని అడిగిన పరిశ్రమల యజమానులతో మద్యం బాబులు వాగ్వివాదానికి సైతం దిగేవారు. దీంతో పరిశ్రమల యజమానులు కొంతకాలం మిన్నకుండిపోయారు. అయితే కాల క్రమేణా పారిశ్రామికవాడలో విద్యుత్ లైట్లు కనుమరుగు కావడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఐలా సహకారంతో పారిశ్రామికవాడలోని వీధుల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళ మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్టపడటంతో పాటు చీకట్లో రాకపోకల ఇబ్బందులు తీరాయి. కాగా రాత్రి వేళ పారిశ్రామిక వాడ ప్రాంతంలో మంగళగిరి రూరల్ పోలీసులు ప్రత్యేక బీటు ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని పలువురు పరిశ్రమల యజమానులు కోరుతున్నారు.